RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 23 జూలై 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:48


# విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా సాదాబైనమా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి సిద్ధం చేయాలి

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వార్తా 2 లో






# ఏడాదిన్నరలో కొండంత చేశాం

కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం

సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి

అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గోబెల్ ప్రచారమే

ుజిల్లా పౌరసంబంధాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి

హైదరాబాద్ :- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయ పడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్నికూడాపూర్తిగా చెప్పుకోలేకపోతున్నా మని అన్నారు.

హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ %ు% పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూ ర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు



సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసం బంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు పెండింగ్ బకాయిలను చెల్లిస్తాం

ు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ



హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని... మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రజక, నాయి బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ పథకం 25 యూనిట్ల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని, విద్యుత్ అధికారుల ఏ రకమైన ఒత్తిడి చేయకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం సమర్పించిన వినతి పత్రంలో రాష్ట్రవ్యాప్తంగా 141 మున్సిపాలిటీలో మోడ్రన్ దోబీఘాట్లు గతంలో మంజూరై ఆగిపోయిన వాటిని కూడా నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఉచిత విద్యుత్తు పథకం పొందని వృత్తిదారులు ఇంకా ఎంతో మంది ఉన్నారని వారందరికీ కూడా నూతన కనెక్షన్ ఇవ్వాలని, షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదాల గురవుతున్న వృత్తిదారులకు రూ:5లక్షల బీమా పథకం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరడం జరిగింది. వాటన్నిటికీ డిప్యూటీ సీఎం సానుభూతి తెలిపారు.

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

మొదటి దశలో జిహెచ్ఎంసీ పరిధిలో

జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్నచోటే జిం3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం

స్థలాల గుర్తింపుపై నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమావేశం

రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జిం3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతోపాటు జిహెచ్ఎంసీ కమీషనర్,

హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్‌గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు.

పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు.

పట్టణ పరిధిలోని మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జిం3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేటు వ్యక్తులకు చెంది పేదల అధీనంలో ఉన్న స్థలాలతో పాటు కబ్జాకు గురైన

మిగతా 2లో

## హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు

ప్రతి నెలా ఇదే తీరు.. పట్టించుకునే వారే లేరు:మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, జూలై 22 : నెల ముగింపునకు వస్తున్నా రాష్ట్రంలోని హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.. రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినపడడం లేదా అని సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నెల మొదలై 22 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు.చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు, చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్ నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో పని చేస్తున్న హోంగార్డులకు జీతాలు రాలేదన్న అంశాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చెయ్యాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంక్ అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేరన్నారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మీరు మంత్రిగా ఉన్న హోంశాఖలోనే ఇలాంటి దుర్భర పరిస్థితి తలెత్తితే వారి ఆవేదన ఇంకెవరికి చెప్పుకోవాలన్నారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు, మాటల్లో ఫేకుడు, ఢిల్లీకి వెళ్లి జోకుడు ఇదేనా మీకు తెలిసిందన్నారు. వెంటనే హోంగార్డులకు వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాబలం

23 జూలై 2025 బుధవారం

# విద్యావకాశాల కల్పనలో వివక్షా?

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తన ప్రత్యేక భౌగోళిక, సాంస్కృతిక వారసత్వంతోపాటు, విద్యా దేవత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువై ఉన్న పుణ్యభూమి. అయితే, దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యావకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్యగా కాకుండా, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం, ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసుల ఆత్మగౌరవానికి సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలి. ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, ముఖ్యంగా ఆదివాసీ, బిసి, ఎస్సి, ఎస్టి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకోసం ఇతర జిల్లాలకు, నగరాలకు వెళ్లడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారాన్ని మోపుతోంది. ప్రయాణ ఖర్చులు, వసతి, ఇతర జీవన వ్యయాలు గ్రామీణ, పేదకుటుంబాలకు పెనుభారంగా మారి, చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఉన్నత విద్య బడుగు బలహీన వర్గాలకు అందనంత దూరంలో కనుమరుగవుతోంది. ఇది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాల్లో చేరడం వల్ల, వారి మేధస్సు, నైపుణ్యాలు స్థానిక అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతున్నాయి. ఇది జిల్లాకు ఉండాల్సిన మానవ వనరుల సంపదను కోల్పోవడానికి దారితీస్తోంది. ఉన్నత విద్యా సంస్థల లేమి పరిశోధన, ఆవిష్కరణలకు అడ్డుకట్ట వేస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, వనరుల సద్వినియోగానికి అవసరమైన నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి, భాష, జీవన విధానాలపై పరిశోధనలు జరగకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉన్నత విద్య లేకపోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి. ఇది నిరుద్యోగానికి, యువతలో అసంతృప్తికి దారితీస్తోంది. ఆదివాసీ, బహుజన యువతకు విద్య ద్వారా లభించాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయి. రాష్ట్రంలోనే కొన్నిప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండగా, ఆదిలాబాద్ వంటి జిల్లాలు వెనుకబడిపోవడం ప్రాంతీయ అసమానతలను పెంచుతోంది. ఇది బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోంది. ఒక విశ్వవిద్యాలయం కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాదు. అది జ్ఞాన ఉత్పత్తి కేంద్రంబీ పరిశోధనలు, కొత్త ఆలోచనల ద్వారా జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందిబీ స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది, ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్యంగా గిరిజన యువతకు స్థానికంగా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. విశ్వవిద్యాలయం సామాజిక చైతన్యాన్ని పెంచుతుందిబీ చర్చలు, మేధోమథనంద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తుందిబీ స్థానిక గిరిజన కళలు, సంస్కృతి, భాష, చరిత్రపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షిస్తుంది. ఇది వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటుతుంది. గిరిజన విద్యార్థులు తమ సొంత సంస్కృతి, చరిత్రను అధ్యయనం చేయడానికి, దానిని భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక వేదిక అవుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం అనే డిమాండ్ నేటిది కాదు, దశాబ్దాలుగా ఇది ఒక ఆకాంక్షగా కొనసాగుతోంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి నిర్మల్ పీజీ కళాశాలను శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడానికి నిధులు మంజూరు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. అయితే, దురదృష్టవశాత్తు, ఆయన అకాల మరణం, తదనంతర స్వార్థ రాజకీయాలు ఈ ఆశలను అడియాశలు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, స్థానిక నాయకుల ఒత్తిడితో స్థలం మార్చడం, ఆపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల ప్రతిపాదన వెనక్కి పంపబడింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, స్థానిక ప్రజల ఆకాంక్షలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం. పదేళ్లకాలంలో రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినా, ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వాల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పర్యటనల్లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అధికారులకు ఆదేశాలు జారీచేయడం ఆశలు రేకెత్తించాయి. అయితే, ఖమ్మం లో మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించే ప్రక్రియ వేగంగా జరుగుతుండగా, ఆదిలాబాద్ విషయంలో జాప్యం జరగడం జిల్లాపట్ల కొనసాగుతున్న వివక్షను, బహుజనుల అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకుల వైఖరిని స్పష్టం చేస్తోంది. నిర్మల్ పట్టణంలోని ప్రస్తుత పిజి కళాశాల భవనాలు, 25 ఎకరాల అందుబాటులో ఉన్న స్థలం నూతన విశ్వవిద్యాలయానికి అనుకూలమైన ప్రదేశం. ఇది మౌలిక సదుపాయాల కల్పనకు తక్కువ సమయం, వ్యయం తీసుకుంటుంది. శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కేవలం ఒక విద్యా సంస్థ కాదు, అది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల, ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు ప్రతీక. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగులు, విపక్ష నాయకులతో కలిసి జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం అనివార్యం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ ఉద్యమం సాగుతుంది. మంజూరు జరిగి, నిధులు విడుదలై, పనులు ప్రారంభమై, విశ్వవిద్యాలయం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటం ద్వారా, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తమ భవిష్యత్తును తామే రాసుకోవడానికి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో, ఆదివాసీల, బహుజనుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి సంకల్పించారు. ప్రభుత్వం ఈ ఆకాంక్షను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటుందా, లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22 :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,అట్లూరి లక్ష్మణ్, కొండా సురేఖ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, సి.సి.ఎల్.ఎ.అధికారి లోకేష్ కుమార్ లతో కలిసి వసతి గృహాలు, గురుకులాల తనిఖీలు, విద్యార్థుల ఆరోగ్యం,మెనూ అమలు,పారిశుద్ధ్యం,వసతి గృహాల తనిఖీలు, జిల్లా,మండల స్థాయి గురుకుల పాఠశాల స్థాయి కమిటీలు సందర్శించడం, భూ భారతి చట్టంలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనామాల దరఖాస్తుల పరిశీలన - కోర్టు తీర్పు ఆధారంగా దరఖాస్తుల పరిష్కారం,అర్హులైన వారు ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న వారి వివరాలు సేకరణ,విరాసత్, పేర్లు మార్పులు,మిస్సింగ్ సర్వే నెంబర్లు,భూ విస్తీర్ణంలో తేడాలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల పనుల వేగవంతం,అవసరమైన ఇసుకను లబ్ధిదారులకు సరఫరాపై చర్యలు, రెండు పడక గదుల ఇండ్ల పనులలో పెండింగ్ పనులను పూర్తి చేయడం - అర్హులైన వారిని ఎంపిక చేయడం,వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాల సాధన, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీల ఏర్పాటు, సి.ఎం.ఆర్.డెలివరీ వేగవంతం,రైస్ మిల్లుల తనిఖీలు,రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు,దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణపై వివరించాలని తెలిపారు. మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి విద్యాసంస్థలను పరిశీలించి పారిశుద్ధ్యం,వంటశాలలు, పరిసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో కార్పొరేట్ కు దీటుగా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని,సంబంధిత అధికారులు తమ పరిధిలోని విద్యా సంస్థలను సందర్శించి అవసరమైన సౌకర్యాలు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమని చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి,అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయమై సామాన్యులు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 65 వేల దరఖాస్తులు వచ్చాయని,వీటిలో ప్రధానంగా సాదాబైనామా,సర్వే నెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్,ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సేషన్ కు సంబంధించి 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని,వీటిని 4 విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదాబైనామా అంశం కోర్టు పరిధిలో ఉందని,కోర్టు తీర్పు కోసం వేచి చూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అసైన్డ్ ల్యాండ్,లబ్ధిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీల్లోగా ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. ప్రభుత్వ తిరస్కరణకు కారణాలను లిఖితపూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని,ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పాలన అధికారులకు, జె.ఎన్.టి.యు.ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేర్చడం జరుగుతుందని,ఇందులో భాగంగా అర్హత గల లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.నిర్మాణ సంబంధిత సామాగ్రి ధరలు,సెంట్రింగ్,ఇసుక, సిమెంట్,స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధర నియంత్రణ కమిటీ చురుగ్గా పని చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం అవసరమైన ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని,లబ్ధిదారులపై రవాణా భారం పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందే విధంగా చూడాలని తెలిపారు.జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే అర్హత మేరకు ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు,ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటాలని తెలిపారు.ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ సాగుకు అవసరమైన సౌకర్యాలు రైతులకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో 100 శాతం అడ్మిషన్లు పూర్తిచేసే విధంగా చర్యలు,తీసుకోవాలని,అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందించే దిశగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రమంతా ఆర్.టి.సి.బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని,200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా 97 డిపోలు,321 బస్ స్టేషన్లలో వేడుకలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా సహాయ ఉపకరణాలను పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యాశాఖ అధికారులు,సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తనిఖీలు చేపట్టి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తీసుకోవాలని తెలిపారు.మెనూ ప్రకారం అందించే విధంగా తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు ఆహారం తయారీలో వినియోగించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేయాలని, ఇసుక కొరత లేకుండా అధికారుల సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టంలో వివిధ రకాలైన సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని,మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.సి.ఎం.ఆర్. డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.ఈనెల 25 నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు జిల్లాలో అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మి పథకం తో మహిళా సాధికారత

**మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ**

**ఇప్పటి వరకు ఆర్టీసీ లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం**

**౧-ఆ విలువ రూ.6700 కోట్లను ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రభుత్వం**

రాష్ట్రంలో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు ,341 బస్ స్టేషన్ లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేసిన మొట్టమొదటి మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుంది. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 6700 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.తెలంగాణ ఆర్టీసీకి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుంది. ఆర్టీసీ లో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహా లక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు ,కండక్టర్ లు , శ్రామిక్ లు ,ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత ,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయం అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతి మహిళా నెలకు 4-5 వేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటున్నారు.ఆర్టీసీ లో 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపో లు ,341 బస్ స్టేషన్ లపు జరిగే కార్యక్రమాలు బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలి. అన్ని డిపోలలో మరియు ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించబడతాయి. ఈ సంబరాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు/మంత్రులు/ఎమ్మెల్యేలు/మేయర్లు/చీఫ్ లను సమావేశానికి ఆహ్వానించాలి. మహిళా ప్రయాణికులు/ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల/కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలి. డిపోలు మరియు ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా మరియు బహుమతితో సత్కరించున్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ



పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వ్యాస రచన / రంగోలీ / చిత్రలేఖనం నిర్వహించాలి.పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలి.ఈ పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు %ఆ% 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు/భద్రతా సిబ్బందిని సత్కరించాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు.

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

మొదటి పేజీ తరువాయి

గుర్తైన ప్రాంతాలను కూడా గుర్తించాలని, అదేవిధంగా భూదాన్ భూములను పేదల ఇండ్ల కోసం వినియోగించే వెసులుబాటు ఉన్నందున అటువంటి భూములను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని దీనికోసం ప్రతి జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు.

జిహెచ్ఎంసీ పరిధిలో గల 166 మురికివాడలలో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని , ఇంతవరకు హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కుటుంబాలు ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, జి+3 పద్ధతిలో ఎన్నిఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈనెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లను సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో నియోజకవర్గానికి తొలి విడతగా ఇచ్చినట్లు 3,500 ఇండ్లకు బదులు పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించామని మంత్రిగారు తెలిపారు.

2 బిహెచ్కె ఇండ్లకు సంబంధించి సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరిల్లో కేటాయించిన వాటిలోకి హైదరాబాద్లో నివసిస్తున్నవారిని అక్కడికి వెళ్లడం లేదని ఫలితంగా 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇండ్ల కేటాయింపు పొంది అక్కడ నివసించని వారందరికీ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కె లను పూర్తిచేయాలని అలాగే వాటర్, కరెంట్, డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలిపోయిన 2 బి హెచ్ కె ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్, జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్యమతస్తుల గుర్తించేందుకు ఇంటింటి సర్వే

తిరుమల, జూలై 22, తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను గుర్తించడానికి ఇంటింటి తనిఖీలు నిర్వహించాలని టీటీడీ భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ , హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ చట్టం , టీటీడీ చట్టం ప్రకారం, టీటీడీలో హిందువులు మాత్రమే పనిచేయాలి. ఈ చట్టం దశాబ్దాలుగా ఉన్నప్పటికీ, కొంతమంది అన్య మతస్తులు టీటీడీలో ఉద్యోగాల్లో చేరారు. ఈ నేపథ్యంలో 2018లో టీటీడీ నిర్వహించిన విజిలెన్స్ విచారణలో దాదాపు 44 మంది అన్య మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నారని తేలింది. టీటీడీ యాజమాన్యం 44 మంది హిందూయేతరులకు నోటీసులు జారీ చేయడంతో, వారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయం ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉంది.అయితే టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ నూతన పాలకమండలి ఏర్పాటైంది. టీటీడీ కొత్త బోర్డు.. టీటీడీలోని హిందూయేతర ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గత సంవత్సరం ఒక తీర్మానం చేసింది. అనంతరం విజిలెన్స్ విచారణ నిర్వహించగా, 29 మంది హిందూయేతరులు ఇంకా టీటీడీ పేరోల్స్‌లో ఉన్నారని, వారిలో 15 మంది గత ఆరు సంవత్సరాలలో పదవీ విరమణ చేశారని తేలింది. ఈ నేపథ్యంలో హిందూయేతర ఉద్యోగులకు టీటీడీ స్వచ్ఛంద పదవీ విరమణ ప్యాకేజీని అందించింది, అయితే వారు ఆ ఆఫర్‌ను అంగీకరించలేదు. తాము చట్టపరంగా కేసును కొనసాగిస్తామని యాజమాన్యానికి తెలియజేశారు.ఇటీవల, ఒక సహాయ కార్యనిర్వాహక అధికారి స్థాయి ఆఫీసర్ వేరే మత విశ్వాసాన్ని అనుసరిస్తున్నట్లు తేలడంతో టీటీడీ అతన్ని సస్పెండ్ చేసింది. ఆ తర్వాత మరొక కార్యనిర్వాహక ఇంజనీర్ స్థాయి అధికారి కూడా వేరే మతాన్ని అనుసరిస్తున్నట్లు గుర్తించడంతో అతన్ని కూడా సస్పెండ్ చేశారు.మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇటీవల తిరుమల సందర్శించారు. ఈ సందర్భంగా టీటీడీలో 1,000 మంది అన్యమతస్తులు పనిచేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని టీటీడీ యాజమాన్యాన్ని కోరారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. టీటీడీలో పనిచేస్తున్న హిందూయేతరులందరినీ గుర్తించడానికి విచారణ జరుగుతోందని చెప్పారు. మరోవైపు విజిలెన్స్ విచారణలో భాగంగా ఇంటింటి తనిఖీలు నిర్వహించే ఆలోచనను టీటీడీ చేస్తోంది.. టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు జి భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు."హిందూ పేర్లు కలిగిన చాలా మంది ఉద్యోగులు ఇతర మతాలలోకి మారారని మా దృష్టికి వచ్చింది, ఇది టీటీడీ చట్టానికి , ఎండోమెంట్స్ చట్టానికి కూడా విరుద్ధం. వారి ఇళ్లను సందర్శించకుండా చేసే విజిలెన్స్ విచారణ అసంపూర్తిగా ఉంటుంది. అలాంటి వ్యక్తులు ఇతర విశ్వాసాలను ఆచరిస్తూ టీటీడీ నుంచి జీతాలు ఇతర ప్రయోజనాలను పొందడం దురదృష్టకరం" అని భానుప్రకాష్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు జూలై 22న టీటీడీ పాలకమండలి సమావేశం జరగనుంది. ప్రతిపాదిత ఇంటింటి సర్వేపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఇంటర్ సిటీకి అదనపు బోగీలు

విజయవాడ జూలై 22, రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ప్రయాణికుల సౌకర్యం, డిమాండ్ నేపథ్యంలో విజయవాడ - లింగంపల్లి- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ రైళ్లకు శాశ్వత ప్రాతిపదికన అదనపు బోగీలు అమర్చనున్నట్లు విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయంలో ఓ ప్రకటనలో తెలిపింది. విజయవాడ - లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక 3ఏసీ ఎకానమీ కోచ్.. అలాగే లింగంపల్లి విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు మరో 3ఏసీ ఎకానమీ కోచ్ ఏర్పాటు చేయనున్నారు. జూలై 26, 27 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.రైలు ప్రయాణికులకు శుభవార్త. విజయవాడ - లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు ఈ విషయాన్ని విజయవాడ రైల్వే డివిజన్ కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికుల సౌకర్యం కోసం, అలాగే ప్రయాణికుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను అనుసరించి రైలు నంబర్ 12795/96 విజయవాడ - లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వతంగా అదనపు కోచ్‌లు పెంచినట్లు విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయం వెల్లడించింది. అదనపు బోగీలు ఏర్పాటు ద్వారా మరిన్ని సీట్లు, సౌకర్యవంతమైన, సుఖవంతమైన ప్రయాణానికి వీలు కలుగుతుందని తెలిపింది.12795 నంబర్ విజయవాడ - లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక 3ఏసీ ఎకానమీ కోచ్ అమర్చనున్నారు.12796 నంబర్ లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక 3ఏసీ ఎకానమీ కోచ్ అమర్చనున్నారు. జూలై 26, జూలై 27వ తేదీల నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయం వెల్లడించింది. మరోవైపు విజయవాడ - లింగంపల్లి - విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ జంక్షన్ రైల్వేస్టేషన్ నుంచి తెలంగాణలోని లింగంపల్లి మధ్య ప్రతిరోజూ అందుబాటులో ఉంటాయి. 2018లో ప్రవేశపెట్టారు. ఏపీ రాజధాని ప్రాంతం.. హైదరాబాద్ మధ్య ప్రయాణించే ప్రభుత్వ ఉద్యోగులకు ఈ రైళ్లు సౌకర్యంగా ఉంటాయి.విజయవాడ - లింగంపల్లి- విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 336 కిలోమీటర్ల దూరాన్ని సుమారు 5 గంటల 55 నిమిషాలలో చేరుకుంటాయి. లింగంపల్లి నుంచి ప్రతిరోజూ ఉదయం 4 గంటల 40 నిమిషాలకు లింగంపల్లి -విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (12796) రైలు బయల్దేరుతుంది. ఉదయం 10 గంటల 35 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది. థర్డ్ ఎకానమీ (3ఇ), చైర్ కార్ (అఆ), సెకండ్ సీటర్ (2ఇ) కోచ్‌లు అందుబాటులో ఉన్నాయి. బేగంపేట్ , సికింద్రాబాద్ జంక్షన్, నల్గొండ, గుంటూరు జంక్షన్, మంగళగిరిలో ఈ రైలుకు స్టాపింగ్ ఉంది.

# వ్యవసాయానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

విజయవాడ జూలై 22, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం దేశంలోనే ఒక చరిత్రాత్మక అడుగు ముందుకు వేస్తోంది. విత్తనాలు, ఎరువుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు.. పంట అమ్ముకోవడానికి పడే తిప్పలకు స్వస్తి పలికేలా ప్రభుత్వం కొత్త విధానం తీసుకొస్తోంది. విత్తనం నాటిన దగ్గర నుంచి.. పంట అమ్మే వరకూ ప్రతి సేవ ఇకపై రైతన్న సెల్‌ఫోన్‌లోనే అందుబాటులోకి రానుంది.ఖఅఎటా 2.0 తో వ్యవసాయ సేవలన్నీ డిజిటలైజ్ అవ్వనున్నాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఉపగ్రహ చిత్రాలు వంటి అత్యాధునిక టెక్నాలజీతో పనిచేసే ఈ వ్యవస్థ, వ్యవసాయాన్ని సులభతరం చేయడమే కాకుండా, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు దోహదపడనుంది.అమెరికాకు చెందిన వాసర్ ల్యాబ్ వాసార్ ల్యాబ్ ఈ సాంకేతికతను రూపొందించింది. ఓపి ఇందుకు తోడ్పాటునిస్తోంది.రాష్ట్రంలో 60,02,607 మంది రైతుల్లో 37,65,463 మంది రైతుల గుర్తింపు కార్డులు ఇప్పటికే తయారయ్యాయి. 80లక్షల హెక్టార్ల పంట సాగు దీని పరిధిలోకి రానుంది. 18వేల గ్రామాల్లో ఈసేవలు అందుబాటులోకి వస్తాయి.

ఇంతకీ ఈ కొత్త విధానం వల్ల రైతుకు ఏం లాభం? వ్యవసాయ శాఖ చెబుతున్న దాని ప్రకారం ప్రయోజనాలు ఇలా ఉన్నాయి:

వ్యక్తిగత సలహాలు: ఇకపై రైతు తన పొలానికి ఏ పురుగు ఆశించనుంది, ఏ ఎరువు ఎప్పుడు వేయాలి, నీరు ఎప్పుడు పెట్టాలి వంటి కీలక సమాచారాన్ని తన సెల్‌ఫోన్‌లోనే తెలుసుకోవచ్చు.

ప్రతి రైతు పొలానికి ప్రత్యేకంగా సలహాలు అందుతాయి.

అన్నీ ఒక్కచోటే: విత్తనాల బుకింగ్, ఎరువుల సబ్సిడీ, పంటల బీమా, ఈ-క్రాప్ బుకింగ్, మార్కెట్‌లో పంట అమ్ముకోవడం వరకు అన్ని సేవలు ఈ యాప్ ద్వారానే జరుగుతాయి. దీనివల్ల సమయం, శ్రమ ఆదా అవుతాయి.

పారదర్శకత: సేవలు పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండటం వల్ల అవినీతికి, జాప్యానికి ఆస్కారం ఉండదు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు నేరుగా, వేగంగా అందుతాయి.

నష్ట నివారణ: తుపానులు, తెగుళ్ల వంటి వాటి గురించి ముందుగానే హెచ్చరికలు అందడం వల్ల రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చు.

ఈ మార్పుపై వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ, "ఖరీఫ్ 2025 నుంచి ఆఫ్‌లైన్ సేవలు అనేవే ఉండవు. ప్రతిదీ ఖఅఎటా 2.0 వేదిక ద్వారానే జరుగుతుంది. ఇది పారదర్శకతను పెంచి, రైతులకు వేగంగా సేవలు అందిస్తుంది," అని స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా ఇప్పటికే ఫలితాలు వస్తున్నాయి. ఎజీఐఐజీకీ ల్యాబ్ సూచనలు పాటించడం వల్ల ఎరువుల వినియోగం 7.5శాతం తగ్గింది. అంతే కాదు..వేరు శనగ పంట కాలాన్ని జూన్ నుంచి జూలై 15కు మార్చడం వల్ల బీడుపేడల సమస్య తగ్గి దిగుబడి పెరుగుతోంది.

ఏపీ మోడల్‌కు అంతర్జాతీయ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఈ డిజిటల్ నమూనా కేవలం రాష్ట్రానికే పరిమితం కాలేదు. దీనిపై అధ్యయనం చేసేందుకు ఐక్యరాజ్యసమితి ఇథియోపియా ప్రతినిధుల బృందం రాష్ట్రాన్ని సందర్శించింది. ఇక్కడి విధానాలను చూసి అబ్బురపడిన వారు, తమ దేశంలో కూడా ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రశంసించారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా సుమారు 45 దేశాలు ఏపీ మోడల్‌పై ఆసక్తి చూపుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ ప్రాజెక్టును ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ "ఛాంపియన్" అవార్డుకు నామినేట్ చేసింది.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 187.58 కోట్లు స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ సిఫార్సు చేసింది

# ఏటీసీల్లో కొత్త కోర్సులు

హైదరాబాద్, జూలై 22, తెలంగాణలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం అధునాతన సాంకేతిక కేంద్రాల ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు ఉండాలని, జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూడు దశల్లో ఏటీసీల అభివృద్ధి జరుగుతుందని, మొదటి రెండు దశల్లో 49 కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు.తెలంగాణ యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ ) ఏర్పాటు, పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా ఏటీసీలను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. మూడు ఫేజ్‌లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీ ఏర్పాటు చేసి ఫార్మా, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించే కోర్సులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలని, ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు.రాష్ట్రంలో మూడు ఫేజ్‌లలో ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎం చెప్పారు.

# గోదావరి జిల్లాల కల -కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్

రాజమండ్రి, జూలై 22, గోదావరి జిల్లాల ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణం ఎంతకూ మొదలు కావడం లేదు. ప్రభుత్వాలకు ప్రభుత్వాలు గడిచిపోతున్నా ఈ రైల్వే లైన్ మాత్రం అలా వెనకబడిపోతూనే ఉంది. కొవ్వూరు నుంచి భద్రాచలం వైపు రైల్వే లైన్ నిర్మాణం వేగవంతం చేయాలని కోరుతూ రాజమండ్రి ఎంపీ మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి పురంధ్రీశ్వరి ఇటీవల సికింద్రాబాద్ లో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ ను కలిశారు." ఈ రైల్వే లైన్ శాంక్షన్ చేసి చాలా ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం ముందుకు సాగడం లేదని దీనిపై దృష్టి పెట్టాలని ఆమె దక్షిణ మధ్య రైల్వే జీఎంని కోరారు. సర్వే కూడా పూర్తి అయిపోయిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం మొదలు కావడం లేదని " ఆమె శ్రీ వాత్సవ కు తెలిపారు. గత 40 ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు టూరిజం, సరుకు రవాణా, ప్రజల సౌకర్యాలపరంగా ఎంతో ముఖ్యమైన రైల్వే లైన్" గా ఆమె అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టు కి అయ్యే ఖర్చులో రాష్ట్ర వాటాగా 50 శాతం భరించాల్సి ఉంది. అలాగే కొంత భూసేకరణ కూడా జరగాలి. ఇదే విషయాన్ని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ వివరంగా ఎంపీ దగ్గుబాటి పురంధ్రీశ్వరి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తన వాటా ఇచ్చేసింది అనీ భద్రాచలం నుండి సత్తుపల్లి వరకూ లైన్ పూర్తి అయిపోయిందని ఏపీ ప్రభుత్వం ఇంకా తన వంతు వాటా ఇవ్వలేదని ఆ ప్రక్రియ పూర్తయితే కొవ్వూరు వైపు నుంచి కూడా పనులు ప్రారంభిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం తెలిపినట్టు ఎంపీ కార్యాలయం ప్రకటించింది. మరి దీనిపై ఏపీ ప్రభుత్వం ఎప్పటికి ముందుకు వస్తుందో చూడాలి.40 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ గోదావరి జిల్లాల ప్రజలకు ఎప్పటినుంచో ఒక కలగా ఉండిపోయింది. ప్రస్తుతం రాజమండ్రి నుంచి భద్రాచలం వెళ్లాలంటే రంపచోడవరం మారేడుమిల్లి మీదుగా ఘాట్ రోడ్, లేదా గోపాలపురం, అశ్వరావుపేట, జంగారెడ్డి గూడెం మీదుగా మరో హైవే రూట్ ఉన్నాయి. ఇది కాకుండా గోదావరి మీదుగా లాంచీల్లో వెళ్లే అవకాశం ఉన్నా అది బాగా టైం తీసుకుంటుంది.

పైగా మధ్యలో రెండు లాంచీలు మారాలి. అదే కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ వచ్చేస్తే ప్రజలకు ఖర్చు,టైం రెండూ కలిసి వస్తాయి. పైగా ఇంతవరకూ రైల్వే లైన్ లేని చాలా ప్రాంతాలకు ట్రైన్ వెళ్లే అవకాశం అందుబాటులోకి వస్తుంది. అవన్నీ అద్భుతమైన సీనిక్ బ్యూటీ ఉన్న ప్రాంతాలు కావడంతో టూరిజం పరంగానూ ఈ రైల్వే లైన్ లాభసాటిగా ఉంటుంది. పైపెచ్చు గిరిజన ప్రాంత రైతులకు తమ ఉత్పత్తులను ఈజీగా రవాణా చేసుకునే ఛాన్స్ దొరుకుతుంది.ఈ రూట్ పూర్తయితే వైజాగ్ -సికింద్రాబాద్, కాకినాడ -సింగరేణి మధ్య మరో రూట్ అందుబాటులోకి వచ్చినట్టు అవుతుంది. బొగ్గు, స్టీల్ లతో పాటు పారిశ్రామిక ఉత్పత్తులను ఈ రూట్లో ఈజీగా ట్రాన్స్పోర్ట్ చేయొచ్చు. అందుకే ఆ ప్రాంత ప్రజలు కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ ఎప్పుడు పూర్తవుతుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతానికి సమాచారం మేరకు కొవ్వూరు -భద్రాచలం రైల్వే లైన్ దేవరపల్లి,గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, దమ్మపేట, అశ్వరావుపేట, జీలుగుమిల్లి, సత్తుపల్లి లాంటి ఊళ్ళ గుండా సాగుతుంది. 2012-13 లో 119 కిమీ దూరం కవర్ చేసేలా 1445 కోట్లు వ్యయం తో శాంక్షన్ అయ్యింది.

తరువాత దూరం 151 కిమీ లకు సవరించగా ప్రస్తుత వ్యయం ప్రకారం దాని ఖర్చు 2155కోట్లు కు చేరుకుంది. ఇందులో కేంద్రం 50%, ఆంధ్ర -తెలంగాణ కలిపి చెరో 50% పెట్టుకోవాలి.తెలంగాణ తన వాటా ఇచ్చేయడంతో భద్రాచలం రోడ్ నుండి సత్తుపల్లి వరకూ (56కిమీ ) ఆర్ఓబీ లైన్ పూర్తయింది. మిగిలిన రైల్వే లైన్ పూర్తి కావాలంటే ఆంధ్రప్రదేశ్ తన వాటా చెల్లించాలని రైల్వే అధికారులు చెబుతున్నారు. అలాగే ఈ రైల్వేలైన్ నిర్మాణానికి 2030ని ప్రస్తుత టార్గెట్ గా పెట్టుకున్నారు. మొత్తం మీద, ఈ డిజిటల్ పరివర్తన ద్వారా వ్యవసాయాన్ని మరింత పారదర్శకంగా, లాభసాటిగా, సుస్థిరంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నాలజీని రైతన్నకు చేరువ చేసి, వారి కష్టాలను తగ్గించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం.

# ఆగస్టు15న సీఆర్డీఏ సొంత భవనం ప్రారంభం

విజయవాడ జూలై 22, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆగస్టు 15న సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో ఈ భవనం నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇది నగర పాలనకు మరింత సులువుగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మాకు అప్పగించనున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలి శాశ్వత భవనం పనులు ముగింపు దశకు వచ్చాయి. తొలి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.. ఈ మేరకు ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. అమరావతిలో సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని ఆగస్టు 15 నాటికి సిద్ధం చేయాలని ప్రభుత్వం అదుగులు వేస్తోంది. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం శాశ్వత భవనం ఆగస్టు 15న ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సీఆర్డీఏ శాశ్వత భవనం నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు తొలి శాశ్వత భవనం ప్రారంభోత్సవానికి ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే రాజధాని నగర పాలన మరింత సులువు అవుతుందని భావిస్తున్నారు.ఈ సీఆర్డీఏ శాశ్వత భవనం పనులు అనుకున్న సమయానికి పూర్తిచేసే పనిలో ఉన్నారు. ఈ మేరకు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గతేడాది అక్టోబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పునర్నిర్మాణ పనులను ఇక్కడి నుంచే ప్రారంభించిన సంగతి తెలిసిందే. అప్పుడు చంద్రబాబు చేతుల మీదుగా ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆ పనులు ముగింపు దశకు వచ్చాయంటున్నారు.. ఆగస్టు 15కు ప్రారంభించాలని భావిస్తుండటంతో ఆ పనుల్ని మరింత వేగవంతం చేశారు అధికారులు.ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయం కోసం ఈ భవనాన్ని దాదాపు 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యాలయం బిల్టప్ ఏరియా ఏకంగా 2.42 లక్షల చదరపు అడుగులు. ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు.. దీని ద్వారా అమరావతి నగరంలోని ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్యం, వరదలు వంటి వాటిని రివ్యూ చేయొచ్చు. ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయ భవనం అందుబాటులోకి వస్తే.. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)కు అప్పగించాలని నిర్ణయించారు. మొత్తం మీద అమరావతిలో తొలి శాశ్వత భవనం ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి.

# సుపరిపాలన కార్యక్రమంలో కొత్త అడుగులు

అనంతపురం జూలై 22, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. ప్రతి ఇంటికి వెళ్లాల్సిన ఎమ్మెల్యేలు, మంత్రులు ఏం చేస్తున్నారన్న దానిపై ఆయన ఆరా తీస్తున్నారు. కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ కార్యక్రమానికి దూరంగా ఉంటున్నట్టు గ్రహించారు.

ఏదో రెండు, మూడు గడపలు తొక్కి నామ్ కే వాస్తేగా పాల్గొని, ఫొటోలు, వీడియోలను పోస్టు చేసి తిరిగి క్యాంప్ కార్యాలయానికి వెళుతున్నారని గుర్తించారని తెలిసింది. అటువంటి మంత్రులు, ఎమ్మెల్యేలకు త్వరలోనే నేరుగా వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. వ్యక్తిగతంగా పనులను పక్కనపెట్టాలని చెప్పినా కొందరు వినిపించుకోవడం లేదు.. అందుకే నియోజకవర్గంలో ఎన్ని గడపలు ఎమ్మెల్యేలు టచ్ చేసింది లెక్కలు తెప్పించుకుని మరీ వారికి మెసేజ్ ల ద్వారా అలెర్ట్ చేస్తున్నారు. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమం ప్రారంభమయింది. నేటికి 20 రోజులు పూర్తయ్యాయి. ఈ ఇరవై రోజుల్లో యాభై ఐదు లక్షలకు పైగానే గడపలు దర్శించినట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులోనూ కొన్ని తప్పులున్నాయని చంద్రబాబు భావిస్తున్నారు. సాంకేతికతతో లెక్కలు తీద్దామనుకుంటుంటే దానికి తగ్గట్లుగా ప్రజాప్రతినిధులు కూడా వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవడం లేదని తెలిసింది. దీంతో చంద్రబాబు నాయుడు త్వరలోనే సమావేశం పెట్టి సీరియస్ గా వార్నింగ్ ఇచ్చే అవకాశాలున్నాయని తెలిసింది... మరొకవైపు కొందరు ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయి. ముఖ్యంగా విద్యుత్తు ఛార్జీలపైనే ఎక్కువ మంది ప్రజాప్రతినిధుల ఎదుటే ఈ కార్యక్రమంలో ఫిర్యాదులు చేస్తున్నట్లు ఫీడ్ బ్యాక్ వచ్చింది. విద్యుత్తు బిల్లులు భారంగా మారడంతో పాటు స్మార్ట్ మీటర్ల ను పెడితే తాము అంగీకరించబోమని కూడా కొందరు ఎమ్మెల్యేల ముందే తెగేసి చెబుతుండటం కూడా పార్టీ నాయకత్వం దృష్టికి వచ్చింది. దీంతో పాటు సంక్షేమ పథకాలు కూడా అర్హులైన కొందరికి అందడం లేదన్న ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఆ ఫిర్యాదులను సేకరించి నిజంగా అర్హత కలిగి ఉంటే వారికి వెల్ ఫేర్ స్కీమ్ లు అందించాలని అధికారులను ఆదేశించనున్నారుముఖ్యంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు ఇటీవల విడుదల చేసిన తల్లికి వందనం పథకంపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నట్లు ఈ కార్యక్రమం ద్వారా తెలిసి వస్తుంది.

గత ప్రభుత్వం తమకు పథకాలను అందించిందని, అయితే ఇప్పుడు ఏవో కారణాలు చూపుతూ తమను అనర్హులుగా చేయడమేంటని కొందరు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఎక్కువగా విద్యుత్తు ఛార్జీలు, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లపైనే ఎక్కువగా వచ్చినట్లు గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీటిపై మరొకసారి విచారించాలని అధికారులను కోరనున్నారు. అలాగే రైతులు కూడా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయకపోవడంపై అసంతృప్తిని కూడా వెళ్లగక్కుతుండటంతో కేంద్రంతో పాటు తాము కూడా ఈ పథకాన్ని అమలు చేస్తామని చెప్పాలని ప్రజాప్రతినిధులకు చెప్పినా వారు సరిగా ప్రజలకు చేరవేయడం లేదని భావించిన చంద్రబాబు తానే ప్రతి సమావేశంలో చెబుతున్నారట.

# హర్యానాలో భూకంపం..

చండీఘడ్‌హర్యానాలోని ఫరీదాబాద్లో మంగళవారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 3.2గా నమోదైంది. జూలై 22న ఉదయం 6:08 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు ఉత్పన్నమయ్యాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంపం కారణంగా నిద్రలోంచి పూర్తిగా మేల్కొక ముందే అక్కడి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజ్యసభపై జనసేన గురి...

గుంటూరు, జూలై 22, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీని విస్తరించుకోవాలని చూస్తున్నారు. 21 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇద్దరు ఎంపీలున్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలున్నారు. అయితే ఆయన రాజ్యసభ పదవిలో మాత్రం ఎవరూ లేరు. త్వరలో భర్తీ అయ్యే రాజ్యసభ పోస్టుల్లో జనసేనకు ఒక పోస్టును కేటాయించాలని ఇప్పటికే చంద్రబాబు నాయుడు ముందు తన ప్రతిపాదన ఉంచినట్లు తెలిసింది. తద్వారా రాష్ట్ర, కేంద్ర ఉభయ సభల్లోనూ జనసేనకు ప్రాతినిధ్యం లభిస్తుందని భావిస్తున్నారు. త్వరలో కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి వచ్చే ఏడాది నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో వైసీపీకి చెందిన పరిమళ నత్వాని, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, టీడీపీకి చెందిన సానా సతీష్ బాబులు 2026 జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అంటే మరో ఏడాదిలో నాలుగు రాజ్యసభ సభ్యుల పదవులు ఖాళీ కానున్నాయి. ఇందులో టీడీపీకి చెందిన సానా సతీష్ బాబుకు తిరిగి రాజ్యసభ పదవి దక్కే అవకాశముంది. వైసీపీకి ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి ఒక్క పోస్టు కూడా రాదు. దీంతో మిగిలిన మూడింటిలో బీజేపీ, టీడీపీ, జనసేన మూడు పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నా అందులో టీడీపీది ఒకటి ఉండటంతో దానిని వదిలేయగా మిగిలిన మూడింటిలో ఒకటి తమకు ఇవ్వాలని ఇటీవల చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంలో అమిత్ షా చెప్పినట్లు సమాచారం. ఆ సమావేశం తర్వాతనే పవన్ కల్యాణ్ కూడా తమ పార్టీకి ఒకటి కేటాయించాలని కోరడంతో మొత్తం ఖాళీ అయ్యే నాలుగు స్థానాల్లో రెండింటిలో టీడీపీ, బీజేపీ, జనసేన చెరి ఒకటి స్థానాలను తీసుకోవాలన్న ఒప్పందం దాదాపు ఖరారయినట్లు తెలిసింది. అయితే మొన్నటి వరకూ జనసేన నుంచి లింగమనేని రమేష్ అనే ప్రచారం నడిచింది. అయితే లింగమనేని రమేష్ కు టీడీపీ నుంచి ఇవ్వాలని పవన్ కోరినట్లు తెలుస్తోంది. సుపరిపాలన కార్యక్రమంలో కొత్త అడుగులు మరొక వ్యక్తికి... తమ పార్టీ నుంచి మరొకరిని రాజ్యసభకు పంపుతామని పవన్ కల్యాణ్ చెప్పినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ పేరును జనసేన నుంచి పంపినా జనాలు మాత్రం అతనిని తెలుగుదేశం అభ్యర్థిగానే భావిస్తారని, అందుకే తమ పార్టీకి చెందిన వారికే ఇవ్వాలని పవన్ కల్యాణ్ అనుకుంటున్నట్లు సమాచారం. తూర్పు గోదావరి జిల్లా నుంచి బలమైన నేతను రాజ్యసభకు ఎంపిక చేయాలని కూడా పవన్ కల్యాణ్ ప్రాధమికంగా నిర్ణయించారని తెలిసింది. అయితే మరొక ఆలోచన కూడా చేస్తున్నారట. నాగబాబును రాజ్యసభకు పంపి, ఎమ్మెల్సీ స్థానాన్ని మరొకరికి అప్పగించే యోచనలో కూడా జనసేనాని ఉన్నారని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# అటో.. ఇటో...
# వైసీపీ దారెటు...

విశాఖపట్టణం, జూలై 22 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ముఖ్యంగా మద్యం కుంభకోణం కేసులో కీలక నేతలంతా అరెస్టయ్యారు. జగన్ చుట్టూ ఉన్న కీలక నేతలు ఒక్కొక్కరు జైలు పాలు అవుతున్నారు. ఇటువంటి సమయంలో జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీల నుంచి సహకారం లేదు. జాతీయ స్థాయిలో సైతం మద్దతు ఇచ్చే పార్టీలు కరువయ్యాయి. దీంతో ఆయన ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇటువంటి క్లిష్ట సమయంలో అండగా నిలిచే రాజకీయ పార్టీలు లేకపోవడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోటు. ఏపీలో కూడా ఏ పార్టీ కూడా వైసిపి వైపు లేదు. మరోవైపు జాతీయ స్థాయిలో ఏ కూటమిలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లేదు. దాని ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది.ఏపీలో అధికార పార్టీగా టిడిపి కూటమి ఉంది. ప్రధాన విపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొనసాగుతోంది. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. ప్రస్తుతం మద్యం కుంభకోణం కేసుల్లో వైసీపీ కీలక నేతలు అరెస్ట్ అయ్యారు. త్వరలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అవుతారని కూడా ప్రచారం నడుస్తోంది. కానీ ఒక్కరంటే ఒక్క వామపక్ష నేత.. కాంగ్రెస్ పార్టీ నేత మద్యం కుంభకోణం కేసులో అక్రమ అరెస్టులు అని ఆరోపించడం లేదు. పైగా వైసీపీ హయాంలో ఖచ్చితంగా మద్యం కుంభకోణం జరిగి ఉంటుందని ఎక్కువ మంది అనుమానిస్తూ మాట్లాడుతున్నారు. దీంతో జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీల సహకారం లేదని తేలిపోయింది. భవిష్యత్తులో కూడా అవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు వస్తాయని భావించడం లేదు.జాతీయస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కూటమిలో ఉందో తెలియడం లేదు. కనీసం జాతీయస్థాయిలో ఇతర పార్టీలతో స్నేహం కూడా ఆశించిన స్థాయిలో లేదు. జాతీయ వ్యవహారాలను చక్కబెట్టే వారు విజయసాయిరెడ్డి. జగన్మోహన్ రెడ్డి కంటే విజయసాయిరెడ్డి ఎక్కువగా జాతీయ పార్టీ నేతలతో టచ్ లో ఉండేవారు. ఇప్పుడు అదే విజయసాయిరెడ్డి పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థిగా మారిపోయారు. ఇటువంటి సంక్లిష్ట సమయంలో జగన్మోహన్ రెడ్డికి జాతీయ స్థాయిలో అండగా నిలిచేవారు లేకుండా పోయారు. పైగా కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేశారన్న కోపం ఆ పార్టీ హై కమాండ్ లో ఉంది. అందుకే మద్యం కుంభకోణం కేసులో జగన్మోహన్ రెడ్డి పాత్ర ఉందని సంచలన ఆరోపణలు చేశారు ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణికం ఠాగూర్. కేసులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అయితే అంతిమంగా వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తారన్నది హై కమాండ్ అభిప్రాయం.ప్రస్తుతం తెలుగుదేశం ఎన్డీఏలో కీలక భాగస్వామ్య పక్షంగా ఉంది.

చంద్రబాబు పట్ల జాతీయస్థాయిలో అన్ని రాజకీయ పార్టీలకు సానుకూలత ఉంది. ఎందుకంటే చంద్రబాబు గతంలో జాతీయస్థాయిలో చాలా రాజకీయ పార్టీలతో కలిసి పని చేశారు. అందుకే ఆయన బిజెపితో చేతులు కలిపిన జాతీయస్థాయిలో బిజెపి వ్యతిరేక పార్టీలు మాత్రం చంద్రబాబు విషయంలో ఎటువంటి విమర్శలు చేయవు. కానీ జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు స్థాయిలో జాతీయ పార్టీలతో చెలిమి లేదు. ఇటు ఏపీలో తోటి పార్టీలతో సఖ్యత లేదు. ఇది ఒక రకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డికి సంక్లిష్ట పరిస్థితే.

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

## – పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు




పెద్దపల్లి మండలంలోని మూలసాల గ్రామంలో 59 లక్షల రూపాయ ల నిధులతో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీల నూతన నిర్మాణాల కు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. గత పాలకులు పేద ప్రజలందరి నడ్డి విరిచి వారు మాత్రం లాభాల్లో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఈర్ల స్వరూప, కద్రాల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, మిడిదొడ్డి వెంకటేష్,అరె సంతోష్, సంద్వేనేని రాజేందర్, కలవనా మహేందర్,ముత్యాలు నరేష్, శెంకర్, కొమురయ్య, అశోక్, భారత్, రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 24 లక్షల కోట్ల డిజిటల్ లావాదేవీలు

న్యూఢిల్లీ, జూలై 21, (న్యూస్ పల్స్) ప్రపంచ ఆర్థిక శక్తిగా అమెరికాకు పేరు ఉంది. రెండవ స్థానంలో చైనా ఉంది. మూడో స్థానంలో జర్మనీ కొనసాగుతోంది.. నాలుగు స్థానంలో ఇండియా ఉంది. తొలి మూడు దేశాలకు సాధ్యం కానిది.. ఆ మూడు దేశాలు చేయలేనిది భారత్ చేసింది. చేయడం మాత్రమే కాదు సరి కొత్త చరిత్ర సృష్టించింది.. ఆ మూడు దేశాలు కలలో కూడా ఊహించని అద్భుతాన్ని చేసింది.డిజిటల్ లావాదేవీలలో దూసుకుపోతోంది. ఫైవ్ స్టార్ హోటల్ నుంచి మొదలు పెడితే కూరగాయల దుకాణం వరకు ప్రతి లావాదేవీ కూడా అంతర్జాలం లోనే జరిగిపోతుంది. అరుదుగా మాత్రమే నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. మనదేశంలో జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు యూపీఐ ద్వారా జరిగాయి అంటే.. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది. గత ఏడది జూన్ నెలతో పోల్చి చూస్తే ఇది 32 శాతం అధికమని తెలుస్తోంది. "వ్యక్తిగత.. చిన్నచిన్న వ్యాపారులకు డిజిటల్ చెల్లింపు అనేది ఆర్థిక సాధనంగా మారింది. వారి వ్యాపారాలు డిజిటల్ విధానంలోనే సాగుతున్నాయి. ఇవన్నీ కూడా వారి ఆర్థికముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. చెల్లింపుల విధానం మారడం వల్ల వ్యాపారాలు కూడా ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని" అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వెల్లడించింది.మనదేశంలో కోవిడ్ కంటే ముందు డిజిటల్ విధానంలో చెల్లింపులు ఒక స్థాయి వ్యక్తులకు మాత్రమే పరిమితమయ్యేవి. కానీ కోవిడ్ తర్వాత ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. డిజిటల్ చెల్లింపులు అనేవి అన్ని రంగాలకు విస్తరించాయి. కనీవినీ ఎరుగని రీతిలో చెల్లింపుల స్థాయి పెరిగిపోయింది. అందువల్లే ఈ స్థాయిలో లావాదేవీలు జరుగుతున్నాయి.. ప్రభుత్వం కూడా డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేస్తున్న నేపథ్యంలో.. ఆర్ధిక లావాదేవీలు మరింత పెరిగిపోతున్నాయి. అందువల్లే ప్రజలు చెల్లింపుల కోసం మరో మాటకు తావు లేకుండా యూపీఐ విధానాన్ని ఎంచుకుంటున్నారు. అయితే ఏడాది వ్యవధిలోనే 32 శాతం డిజిటల్ లావాదేవీలు పెరిగాయంటే.. భవిష్యత్ కాలంలో ఈ శాతం మరింత పెరుగుతుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు.ఆర్థికంగా శక్తివంతమైన తొలి మూడు దేశాలలో ఆన్లైన్ లావాదేవీలు అంతంత మాత్రమే సాగుతున్నాయి. ఇప్పటికీ ఆ దేశాలలో కొంతమంది ప్రజలకు ఆన్లైన్ లావాదేవీల మీద అవగాహన లేదు.

# భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్

## –నేడు ఆయన జయంతి



భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్.. అజాద్ ఈ పేరు వింటే చాలు తెల్లదొరలు గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. ఎక్కడ ఏ విధ్వంసానికి పథకం రచించి, తమపై దాడి చేస్తాడోనని ప్రాణాలు అరచేతబెట్టుకునేవారు. బ్రిటిషర్ల దాస్య శృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించడం కోసం ఎందరో మహాత్ములు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారు. మరెందరో వీరులు ఉరికంబమెక్కారు. అలాంటి వారిలో ముఖ్యులు భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్. అత్యంత పిన్నవయసులోనే దేశం కోసం తమ జీవితాన్నే అర్పించిన మహాపురుషులు. దేశం గర్వించదగ్గ ఆ మహాపురుషుల్లో చంద్రశేఖర్ అజాద్ కూడా ఒకరు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా మరియు అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన చంద్రశేఖర్ ఆజాద్ మనదేశం గర్వించదగ్గ అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఈయన పండిత్‌జీగా కూడా పిలువబడ్డారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాబ్రా (భాబ్ గా) గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించారు. ప్రాథమిక విద్యను సొంత గ్రామంలోనే పూర్తి చేసిన ఈయన వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు. 1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలతచెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికిగానూ ఈయన తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారు.విచారణ సందర్భంగా కోర్టులో "నీ పేరేంటి?" అని మెజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు ఆయన పెద్ద శబ్దంతో "ఆజాద్" అని అరచి చెప్పారు. దాంతో ఆయనకు మెజిస్ట్రేట్ 15 కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు. అయితే ప్రతి కొరడా దెబ్బకు ఆయన భారత్ మాతాకీ జై (వందేమాతరం) అంటూ గొంతెత్తి నినదించారు. ఇక అప్పటినుంచి చంద్రశేఖర్ ఆజాద్‌గా ఆయన పేరు స్థిరపడిపోయింది.సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారతదేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందేనని ఆయన బలంగా నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గనిర్దేశకుడిగా మారారు. 1928వ సంవత్సరంలో పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూసిన 'పంజాబ్ కేసరీ లాలాలజపతిరాయ్ మృతికి ప్రతికారంగా రాజ్ గురు, భగత్ సింగ్, బ్రిటీష్ పోలీస్ అధికారి సాండర్స్ ను కాల్చి చంపగా, సాండర్స్ వెంట వచ్చిన హెడ్ కానిస్టేబుల్ రాండ్ ను అజాద్ కాల్చి చంపాడు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ప్రభుత్వాలు ఆజాద్ ను సజీవంగా పట్టుకునే ప్రయత్నం చేశాయి. అతనిని ప్రాణాలతో తీసుకువచ్చినా లేక చంపి తెచ్చినా 30 వేల రూపాయలు బహుమతిగా ప్రకటించారు. అ రోజు 1931, ఫిబ్రవరి 27, శుక్రవారం అలహాబాదులోనిఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు లొంగకుండా, ఒక్కడే పోరాడుతూ ముగ్గురు పోలీసులను హతమార్చారు. అలసిపోయేదాకా పోరాడిన ఆయన చివరి క్షణంలో తన వద్ద మిగిలిన ఒకే ఒక్క బుల్లెట్‌తో తనను తానే కాల్చుకుని అశువులు బాసారు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల ఉదాహరణ.

# ఘనంగా ఆషాడమాసం గోరింటాకు, గాజుల సంబరాలు




పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10వ వార్డు పరిదిలో కటికనపల్లి స్వరూప రవి కుమార్ ఆద్వర్యంలో ఆషాఢ మాసం గోరింటాకు, గాజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ము ఖ్య అతిథితులుగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ సందనవేణ సునీత హాజరయ్యారు. మహిళలు గోరింటాకు వేడుకలకు ముందు గాజుల వేసుకున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా గోరింటాకు, గాజుల పండుగ వేడుకలు జరిపినట్లు రవి కుమార్ తెలిపారు. ఉత్సాహంగా మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాదె మాధవి, మాజీ సర్పంచులు పూదరి మహేందర్, కొండి కనుకయ్యతోపాటు తమ్మడబోయిన ఓదెల యాదవ్, అమిరిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సోత్కర్షపై చర్చోపచర్చలు


మహబూబ్ నగర్, జూలై 22, నాయకుడు ఎప్పుడూ కళ్లు నెత్తిమీద పెట్టుకోవద్దు.. ఎప్పుడూ కాళ్లు నేల మీద ఉండాలి. తాము ఎక్కడి నుంచి వచ్చాము.. ఎలా ఎదిగామన్నది మరవకూడదు. అసలు మూలాలు మరిచిపోవద్దు. అలా మరిచిపోతే మనం మంచి నేతగా నిలబడలేం. వైఎస్ఆర్ ఈ విషయంలో ఆదర్శుడు. ఆయన తన మూలాలు మరిచిపోకుండా సీఎం అయినా కూడా గతంలో తనకు సాయం చేసిన వారిని గుర్తు పెట్టుకున్నాడు. వారికి అండగా నిలిచాడు..కానీ తెలంగాణ సీఎం అయ్యాక రేవంత్ రెడ్డిలో వచ్చిన ఈ మార్పు విమర్శలకు దారితీస్తోంది. అవును.. ఎదోలా దక్కా మొక్కీలు తిని రేవంత్ సీఎం అయ్యాడు. టీడీపీ నుంచి కాంగ్రెస్ లోకి.. తర్వాత కేసీఆర్ ను ఎదురించి జైలు పాలు కావడం.. సానుభూతి రావడం.. ఇలా ఒక్కో మెట్టు ఎక్కాడు.అయితే సీఎం అయ్యాక తన వర్గానికే పదవులు ఇచ్చుకుంటున్నారని.. తాను చెప్పిన వారినే అందలమెక్కిస్తున్నాడన్న విమర్శలు ఉన్నాయి. సరే వ్యతిరేకత రాకుండా ఏ నేత అయినా ఇలానే చేస్తాడు.. అందులో తప్పు పట్టడానికి ఏం లేదు..కానీ తాను నియామకం చేసిన నేతల విషయంలోనే రేవంత్ రెడ్డి తీరు వివాదాస్పదమవుతోంది. అదే అందరికీ రేవంత్ పై నెగెటివిటీని వ్యాపింపచేస్తోంది. రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారికీ పదవులు ఇచ్చాడు మెచ్చుకోవాల్సిందే.. కానీ ఆ పదవులు ఇచ్చి వారిని నేనే ఇలా చేశానని.. వారి కులగోత్రాలను అందరి ముందు చెప్పడం మాత్రం ఏమాత్రం మంచి పద్ధతి కాదు..చేసిన సాయం మరొకరికి తెలియకుండా నడవాలంటారు. సాయం చేసిన మనం చెప్పొద్దు.. అందుకున్న వారు చెబితేనే దానికి విలువ.. తాజాగా రేవంత్ రెడ్డి ఇద్దరిని మంత్రులుగా చేశాడు. ఓ బీసీ సభలో అది తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ క్రెడిట్ నాదేనంటూ మాట్లాడిన మాటలు బూమరాంగ్ అయ్యాయి. వారిని తిట్టాడా? లేక పొగిడాడా? అన్న కోణంలో వైరల్ అయ్యాయి.. "బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని ఎమ్మెల్యే చేశాను.. చేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను" అన్న డైలాగులు విమర్శల పాలయ్యాయి..ఎంత చేసినా ఆ క్రెడిట్ ను చెప్పుకోవడానికి ఆ నేతలను అవమానించేలా మాట్లాడడంపైనే విమర్శలు వస్తున్నాయి. చేసింది చెప్పుకోవడం గొప్ప కాదు.. పదిమంది చెప్పుకునేలా చేయడం గొప్ప. ఆ విషయాన్ని రేవంత్ గ్రహిస్తే మేలు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బట్టలు ఉతికే జాతికి చెందిన వీర్లపల్లి శంకర్‌ని ఎమ్మెల్యే చేశాను

చేపలు పట్టుకునే వాకిటి శ్రీహరిని ఇవాళ మంత్రిని చేశాను ? సీఎం రేవంత్ రెడ్డి

## స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని గర్జించిన ధీరుడు బాలగంగాధర తిలక్

### -నేడు అయిన జయంతి




స్వరాజ్యం నా జన్మహక్కు..దాన్ని నేను పొంది తీరుతాను అని స్వాతంత్ర పోరాటంలో గర్జించిన ధీరుడు లోకమాన్య బాలగంగాధరతిలక్. దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని భారతజాతీయోద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో బాలగంగాధర తిలక్ సఫలీకృతుడయ్యారు. అందుకే ఆయనను భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూలకారకుడు గా భావిస్తారు. అతను జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించడం తో ఆయనను భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారు. ఇతనికి లోకమాన్య అనే బిరుదు కూడా ఉంది. మహాత్మా గాంధీ అతన్ని "ఆధునిక భారతదేశపు మేకర్" అని పిలిచారు. బాలగంగాధరతిలక్ 1856 జులై 23వ తేదీన మహారాష్ట్ర లోని రత్నగిరిలో జన్మించాడు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు. తల్లి పార్వతీ బాయి ఆధ్యాత్మిక సంపన్నురాలు, బాల్యం లో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణితశాస్త్రంలో ఆయన విశేష ప్రతిభ కనబరచేవాడు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటితనం ఆయనకు సహజం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకడు. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు ఆయన తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకువచ్చింది. పుణె ఆంగ్లోవెర్నాకులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్యసించాడు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే ఆయన తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయాడు. మెట్రిక్యులేషన్ చదువుతున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక దక్కన్ కళాశాలలో చేరాడు. 1877లో తిలక్ గణితశాస్త్రంలో ప్రథమశ్రేణిలో పట్టభద్రుడయ్యాడు. ఆ తర్వాత తనచదువును కొనసాగించి ఎల్.ఎల్.బి. పట్టా కూడా పొందాడు తిలక్. 1890లో కాంగ్రెస్ లో సభ్యుడుగా చేరాడు. కానీ త్వరలోనే తిలక్ కు కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని నమ్మాడు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరివారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను "ప్రార్థించు, వినతి, నిరసన" చెయ్యడానికే పరిమితమైంది. తిలక్ దాని గురించి చాలా ఘాటైన విమర్శలు చేశాడు. "మీరు సంవత్సరానికొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్స్టిట్యూషన్)" అన్నాడు. కాంగ్రెస్ సమావేశాలను 3-దే తమాషాగా అభివర్ణించాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని గర్జించాడు.""1907లో మహారాష్ట్రలోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోయింది. మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టుకున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్ మద్దతుదారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటయారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్యవిద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిచాడు - అది భారతీయ సాంస్కృతికవారసత్వాన్ని అగౌరవపరచి భారతీయ విద్యార్థులను చిన్నబుచ్చేవిధంగా ఉందని. ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం బాలగంగాధరతిలక్ ది. భారతీయులకు భారతీయ సంస్కృతి గురించి, భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అందుకే అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని స్థాపించాడు. ఆ తర్వాత తాను నడిపిన పత్రికలు మరాఠా(ఆంగ్ల పత్రిక), కేసరి(మరాఠీ పత్రిక) లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశాడు. బాల్యవివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించాడు. జాతీయస్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. మొట్టమొదటిసారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం తిలక్ మొదలుపెట్టాడు. పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో తిలక్ కు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదలయ్యాక స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే గీతారహస్యం అనే పుస్తకం రాశాడు, చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని అభిప్రాయం. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్ను స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్యభారతదేశంలో గ్రామగ్రామానా తిరిగాడు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారతదేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్నివ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించాడు. బాధ్యతాయుత ప్రభుత్వమంటే ఎవరికి బాధ్యత వహించే ప్రభుత్వమో, అధిక ప్రాధాన్యమంటే ఎంత ప్రాధాన్యమో, అసలు అది ఎప్పుడిస్తారో ఏదీ స్పష్టంగా లేదు. కానీ బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేసి ప్రభుత్వానికి తన మద్దతు ప్రకటించింది. అలా ఇద్దరు నాయకులదీ చెరొకదారీ కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడిపోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. 1920 ఆగస్టు 1వ తేదీన బొంబాయిలో 64 ఏళ్ల వయసులో బాలగంగాధర్ తిలక్ స్వర్గస్తులయ్యారు.

## అమెరికాకు గర్వభంగం

మూడేళ్ల క్రితం ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభించిన రష్యా.. ఆ దేశంతో కయ్యం పెంచుకుంటూ పోతూందే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ సందర్భంలో ప్రపంచ దేశాల మధ్య అన్ని యుద్ధాలను తానే ఆపాననే భ్రమలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్నీ ఆపుతానని బీరాలు పలికారు. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) సదస్సు సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఫోన్‌లైన్‌లో కోరారు. కానీ, రష్యా అధ్యక్షుడు ఎక్కడా ట్రంప్ మాట పట్టించుకున్నట్టు కనిపించలేదు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ట్రంప్ రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరికలకు దిగారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూడా పేర్కొన్నారు. ఈ హెచ్చరికలు పరోక్షంగా భారత్‌ను కూడా తాకాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే.. ఎలాంటి అంతర్జాతీయ అధికారిక అర్హతలు లేని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై సుంకాలు విధిస్తామని బెదిరింపులకు పాల్పడటం చర్చనీయాంశమైంది. నాటో హెచ్చరికలపై భారత్ కూడా దీటుగానే స్పందించింది. భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజాప్రయోజన కోణంలోనే ఉంటాయని, సుస్థిరమైన ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని తాజాగా భారత విదేశాంగ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. మార్కెట్‌లో తక్కువ ధరకు చమురు లభించే దేశంలో కొనుగోలు చేయడం సర్వసాధారణమని, యుద్ధంతో వాణిజ్య అంశాన్ని ముడిపెట్టడం తగదని సూచించారు. వాణిజ్య సమస్యలను పరిష్కరించే అధికారం కేవలం వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో)కు మాత్రమే ఉందని, ఉత్తర అట్లాంటిక్ ఖండంలోని కొన్ని దేశాల సైనిక కూటమి నాటోకు వాణిజ్య ఒప్పందాల్లో ఎలాంటి ప్రమేయం, హక్కులు ఉండవని తేల్చి చెప్పారు. వేల సంవత్సరాల చరిత్రలో ఏ దేశం మీదా దండయాత్రకు దిగని దేశంగా భారత్‌కు గుర్తింపు వుంది. భారత్ ఎప్పుడూ శాంతిపూర్వక వాతావరణంలోనే సమస్యలను పరిష్కరించుకునేందుకు ఆసక్తి చూపుతుంది. అది వాస్తవం. భారత ప్రధాని మోదీ గతేడాది ఆగస్టులో నాటి అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ఫోన్‌లో సంభాషిస్తూ రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతినెలకొనేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధం విషయంలో నాటో వంటి సైనిక కూటమి నుంచి శాంతి సూచనలు వినాల్సిన అవసరం లేదని భారత విదేశాంగశాఖ పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. పునః వినియోగ ఇంధన వనరులతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి ఆత్మనిర్భర్ దిశగా వెళ్తున్న భారత్, రష్యా, అమెరికా మొదలు పశ్చిమాసియా, ఆఫ్రికా దాకా వేర్వేరు ఖండాల్లోని దేశాల నుంచి ముడిచమురు, సహజ వాయువులను దిగుమతి చేసుకుంటోంది. భారత ఇంధన భద్రత విషయంలో వేలుపెట్టే అధికారం ఏ దేశానికీ లేదు. అలాంటప్పుడు నాటోకు ఆ అధికారం ఎక్కడిదని పలుదేశాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ భారత్ నాటో హెచ్చరికలను సీరియస్‌గా తీసుకుంటే, నాటో సభ్య దేశాలతో, ముఖ్యంగా అమెరికా దౌత్య బంధానికి స్వల్ప బీటలు పడే అవకాశముంది. చైనా, భారత్ సారథ్యంలో పటిష్టమవుతున్న 'బ్రిక్స్' కూటమి ఇప్పుడు అంతర్జాతీయ మారకమైన డాలర్ ఆధిపత్యానికి గండికొట్టి ప్రత్యామ్నాయ కరెన్సీని ముందుకు తీసుకొస్తుందనే భయం అమెరికాను వెంటాడుతున్నది. అందుకే అమెరికా కనుసన్నల్లో ఉండే నాటో లాంటి సైనిక కూటమితో పరోక్ష హెచ్చరికలు చేస్తోందని సంకేతాలున్నాయి. యుద్ధానికి వాణిజ్యంతో ముడిపెట్టడం సరికాదని, అంతర్జాతీయ వాణిజ్య విభేదాలను పరిష్కరించేందుకు వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్(డబ్ల్యూటీవో) ఉండనే ఉంది. మరి డబ్ల్యూటీవో విధుల్లోకి నాటో ఎందుకు తలదూర్చుతోందన్న విమర్శలు అన్ని వైపుల నుంచి మొదలయ్యాయి. అమెరికా స్వప్రయోజనాలు కాపాడే దమ్మీ వాణిజ్య విభాగం స్థాయికి నాటో పడిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్స్ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా తీవ్రంగా స్పందించారు. ప్రపంచానికి ఒక చక్రవర్తి అవసరం లేదని, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన స్పష్టం చేశారు. రియో డి జెనీరోలో సోమవారం ముగిసిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు అనంతరం లూలా మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కొత్త పద్ధతిలో తీర్చిదిద్దేందుకు బ్రిక్స్ దేశాలు ప్రయత్నిస్తున్నాయని, అందుకే కొందరికి ఇది ఇబ్బందికరంగా మారిందని ఆయన అన్నారు. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు పూర్తిగా డాలర్‌పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు కనుగొనాల్సిన అవసరం ఉందని లూలా నొక్కిచెప్పారు. ఇది క్రమంగా జరగాల్సిన ప్రక్రియ అని, ఇందుకోసం సభ్య దేశాల సెంట్రల్ బ్యాంకులు కలిసి పనిచేయాలని సూచించారు. డాలర్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తే బ్రిక్స్ దేశాలపై 100% టారిఫ్‌లు తప్పవని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. తాజాగా ఆయన 14 దేశాలపై అధిక సుంకాలను విధించి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. అయితే, బ్రిక్స్ దేశాలపై వెంటనే సుంకాలు విధించే ఆలోచన లేదని, కానీ అమెరికా వ్యతిరేక చర్యలకు పాల్పడితే మాత్రం కఠినంగా వ్యవహరిస్తామని యూఎస్ వర్గాలు తెలిపినట్లు రాయిటర్స్ పేర్కొంది. మరోవైపు, ట్రంప్ హెచ్చరికలపై ఇతర బ్రిక్స్ దేశాలైన చైనా, రష్యా, దక్షిణాఫ్రికా ఆచితూచి స్పందించాయి. తాము ఏ దేశానికీ వ్యతిరేకం కాదని, బలవంతపు చర్యల కోసం సుంకాలను ఆయుధంగా వాడొద్దని చైనా హితవు పలికింది. ఈ విషయంపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఉక్రెయిన్‌కు అమెరికా అన్ని విధాలా అండగా నిలుస్తూ రష్యాకు తీవ్ర హెచ్చరికలు చేసింది. 50 రోజుల్లోగా యుద్ధాన్ని ముగించాలని హెచ్చరించింది. లేకుంటే తీవ్రస్థాయిలో సుంకాలు విధిస్తామని తేల్చిచెప్పింది. రష్యాతో వ్యాపారం చేయొద్దంటూ ఇప్పటికే ప్రపంచ దేశాలకు అమెరికా హెచ్చరికలు చేసింది. దీనిని రష్యా తీవ్రంగా పరిగణించింది. అమెరికాకు తలొగ్గం? బెదిరింపులకు భయపడమంటూ రష్యా తేల్చిచెప్పింది. సుంకాల పేరిట బెదిరించడం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. రష్యా విదేశాంగ శాఖ సహాయ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ స్పందిస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో దౌత్య పరిష్కారాన్ని రష్యా కోరుతోందని, ఇందుకోసం సంప్రదింపులకు సిద్ధంగా ఉందని అన్నారు. తమ ప్రతిపాదనకు తగిన స్పందన లభించకపోయినా, దౌత్యపద్ధతుల్లో అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోయినా ప్రత్యేక సైనిక చర్యలు కొనసాగుతాయని సెర్గీ వెల్లడిరచారు. మాస్కో స్థానాన్ని ఎవరూ కదల్చలేరని చెప్పారు. తమ మాటలను తేలికగా తీసుకోవద్దని వాషింగ్టన్‌కు, నాటోకు స్పష్టంచేశారు. అదే విధంగా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధ సాయాన్ని ఖండిరచారు. నాటో దేశాలు శాంతికి కట్టుబడి ఉన్నాయా అన్న సందేశం కలుగుతోందని చురకలు అంటించారు.

## ఏఐ హబ్ గా భారత్....

బెంగళూరు, జూలై 22, ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది. కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ఫ్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## ఈ ఆగస్టు 5 ఏం చేస్తారో...

న్యూఢిల్లీ, జూలై 21, (న్యూస్ పల్స్) మోదీ 3.0 ప్రభుత్వం 2025 సంవత్సరానికి సంబంధించిన వర్షాకాల పార్లమెంటు సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21, 2025 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 21 రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ సమావేశాలు రాజకీయ, భద్రతా, చట్టసభా దృష్ట్యా అత్యంత కీలకమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు ప్రధాన పరిణామాలు దేశ రాజకీయ వాతావరణంలో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి:.. ఒకటి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సందర్శన, రెండోది ఆగస్టు 5న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లు.ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హఠాత్తుగా ఢిల్లీకి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశాలు, ముఖ్యంగా అమిత్ షాతో గంటసేపు, మోదీతో రెండుసార్లు జరిగిన చర్చలు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్శన రాష్ట్రంలోని రాజకీయాల గురించా.. లేక భద్రతా అంశాలా.. లేక సమావేశాల్లో చర్చించబడే కీలక బిల్లులకు సంబంధించిన సన్నాహాలై ఉండవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్, భద్రతా ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈ డ్రిల్ దాడులు లేదా ముట్టడి వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సన్నద్ధతను పరీక్షించే లక్ష్యంతో నిర్వహించబడింది.ఆగస్టు 5 ఎన్డీఏ ప్రభుత్వానికి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన తేదీ. 2019లో ఆర్టికల్ 370 రద్దు, 2020లో రామమందిర భూమిపూజ వంటి కీలక సంఘటనలు ఈ రోజున జరిగాయి. ఈ సంవత్సరం ఆగస్టు 5న మరో కీలక బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఊహాగానాలు సాగుతున్నాయి. 'ఒకే దేశం ? ఒకే ఎన్నిక' లేదా ఇండియన్ సిటిజన్‌షిప్ యాక్ట్ వంటి బిల్లులు ప్రవేశపెట్టబడవచ్చని అంచనాలు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం తన నిర్ణయాలను రహస్యంగా ఉంచి, ఊహించని విధంగా ప్రకటించడంలో పరిచయస్తుడు కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.ఇదిలా ఉంటే ప్రతిపక్షాలు సమావేశాలను స్తంభింపజేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన, ఆపరేషన్ సిందూర్‌లో యుద్ధ విమానాల నష్టం, ఆపరేషన్ ఆపివేత కారణాలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ నిలిపివేత సూచనలపై స్పష్టత కోరుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయాలపై వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. ఇది సమావేశాల సాఫీగా సాగే అవకాశాలను సవాలు చేస్తుంది.ప్రభుత్వం ఈ సమావేశాల్లో 15 బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. వీటిలో 8 కొత్త బిల్లులు, 7 పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఉన్నాయి. ఇన్‌కమ్ ట్యాక్స్?2025 బిల్లు వంటి కొన్ని బిల్లులపై ఇప్పటికే చర్చ జరుగుతోంది. అయితే, ఆగస్టు 5న ప్రవేశపెట్టబడే బిల్లు దేశ రాజకీయాలను మర్చేదిగా ఉంటుందన్న ఊహాగానాలు సాగుతున్నాయిఈ సమావేశాలు కేవలం చట్టసభా కార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాకుండా, దేశ రాజకీయ, భద్రతా వాతావరణంపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ పర్యటన, పార్లమెంట్ వద్ద మాక్ డ్రిల్ వంటి సంఘటనలు భద్రతా ఆందోళనలను సూచిస్తున్నాయి. అదే సమయంలో, ప్రతిపక్షాల ఆందోళనలు, కేంద్రం యొక్క రహస్య నిర్ణయాలు ఈ సమావేశాలను ఉత్కంఠభరితంగా మార్చాయి.

## హాస్టల్ బాలికలను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్

నారాయణఖేడ్ పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ శారద కుమారుడు రాజేష్ తమను వేధిస్తున్నాడని విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. రాజేష్ తమను అసభ్యకరంగా తాకుతున్నాడని హాస్టల్ సిబ్బందికి ఫిర్యాదు చేస్తే.. అన్న లాంటి వాడే ఏం అవ్వదు అంటూ తిరిగి బాలికలను హాస్టల్ సిబ్బంది తిట్టారని ఆరోపించాఉరు.

రాజేష్ ప్రవర్తన పట్ల తన తల్లి శారదకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాలికలు ఆందోళనకు దిగారు. తనను ఎవరూ ఏమి చేయలేరని ప్రభుత్వం మాదేనని రాజేష్ అసభ్య పదజాలంతో దూషిస్తాడని విద్యార్థినులు ఆరోపించారు. తమను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# ఈటెల వర్సెస్ బండి

## లైట్ తీసుకున్న అధిష్టానం

హైదరాబాద్, జూలై 22, తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమీ ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు. భారతీయ జనతా పార్టీ కి ఒక స్పష్టమైన వ్యూహం ఉంటుంది. బలమైన అధిష్టానం, కోర్ కమిటీ ఆ పార్టీని ముందుకు నడిపిస్తుంది. అధిష్టానం ఏ విధమైన నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే కట్టుప్పలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ అధిష్టానానికి తలొగ్గి నడిచే వారికి, వారి సూచనలు పాటిస్తూ, వారు అనుసరించే వ్యూహంలో భాగంగా తీసుకునే కఠినమైన నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది.

అలాంటి వారికి ఏ సందర్భంలో ఏ అవకాశం, పదవి ఇవ్వాలని నిర్ణయాలు ఉంటాయి. అవి అర్థం చేసుకొని పార్టీలో నిలదొక్కుకుని నడిచే వారికి మాత్రం సమయం, సందర్భం బట్టి అవకాశం కల్పిస్తారు. వాటిని చక్కగా ఉపయోగించుకునే వారు ఆ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనేది నిర్వివాదాంశం. ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్తానం చూస్తే అవగతమౌతుంది. ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆదుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యక్షంగా పడింది. రెండు ప్రాంతాల్లో పోటీ చేసి ఓడిన ఈటల తన ఓటమికి కారణాలను తెలుసుకునే సమయంలోనే మల్కాజ్ గిరి ఎన్నికలలో ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. కానీ తన రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన హుజురాబాద్ లో అనుచరులు ఎదుర్కొంటున్న సమస్యలు వారు నేరుగా వచ్చి తెలిపేవరకు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. పార్టీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ముందున్న ఈటల ను కాదని రాంచందర్ రావు ను ఎంపిక చేయడం వెనుక కథ ఏదైనా కుట్ర కోణం దాగుందని భావించారు. ఒకవైపు సొంత నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా ఒక ప్రచారం జరగడం, మరోవైపు తాను అనుకున్న స్థాయిలో పార్టీ గుర్తించినట్లు ఈటల భావించడంతోనే పరోక్షంగా ఒక నాయకుడిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆ మాటలు కేంద్ర మంత్రి బండిని ఉద్దేశించి అన్నారని జరిగిన ప్రచారంతో, ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని బండి తన అనుచర గణానికి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఈటల ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మనస్పర్థలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొనిపరిష్కరించుకోవాలనిపార్టీ సూచిస్తుంది. అయితేవీరిద్దరిఎపిసోడ్నుపార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

# వరంగల్ లో 24 ఫ్లోర్లతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

వరంగల్, జూలై 22, వరంగల్‌లో సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోంది. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ.1,150 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి 2026 డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. ఇందులో 2 వేల పడకలు ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఉచితంగా లభించనున్నాయి. ఒకప్పుడు గవర్నమెంట్ హస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయతే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడం కోసం.. 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనేక అంశాలపై చర్చించారుకొత్తగా నిర్మిస్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..

ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్‌మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లార్,ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.

1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్‌ఏ, డెమో రూంలకు కేటాయించారు.

2వ అంతస్తులో: పిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు.

3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు).

4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు

5వ: డెంటల్ వార్డులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్(బీఎంటీ) యూనిట్, జనరల్ సర్జికల్ డెమో, జనరల్ మెడిసిన్‌కు కేటాయించారు.

6వ: ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ వార్డు

7వ: ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలు

8వ: ఒబెసిటీ, గైనాకలజీ, ఈఎన్‌టీ, పీడియాట్రిక్ వార్డు,

9వ: మెడికల్ ఆంకాలజీ, శ్వాసకోశ వ్యాధులు, సర్జికల్ వార్డు

10వ: ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ

11వ: ఎండో క్రైనాలజీ, వృద్ధులు, రోగనిరోధక వ్యవస్థను కోల్పోయిన వారికి, మానసిక, డ్రగ్స్ అలవాటు బారినపడిన వారి చికిత్స వార్డులు.

12వ: సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మానసిక రోగులు, మెడికల్ వార్డు ఏర్పాటు చేయనున్నారు.

13, 14వ అంతస్తుల్లో: సెమి, వీఐపీ ప్రైవేటు గదులు

15వ: బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన 9 అంతస్తుల్లో ఆయా వైద్య విభాగాల ఫ్యాకల్టీకి కేటాయించేలా ప్రణాళిలకు రూపొందించారు. ఈ నెలాఖరు వరకు.. ఎంజీఎంలోని అన్ని వైద్య విభాగాల ప్రొఫెసర్లుఅందించే నివేదిక ఆధారంగా మార్పులుచేర్పులు చేయిస్తామని ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నోడల్ అధికారి తెలిపారు. ఈ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. బోన్ మ్యారో నుంచి ప్లాస్టిక్ సర్జరీ వరకు అన్ని సేవలు ఒకే చోట.. అది కూడా ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

అంతా ఓకే, అడ్రస్సే తేడా కొట్టింది.. ప్రియుడితో కలిసి అడ్డంగా దొరికేసిన మహిళ..వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో రూ.1,150 కోట్ల వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన ఈ ఆస్పత్రి నిర్మాణం దాదాపు పూర్తియింది. దీనిలో 2 వేల పడకలు అందుబాటులోకి రానున్నాయి. 2021 జూన్ 21న అప్పటి సీఎం కేసీఆర్ ఈ భవనానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది డిసెంబర్ చివరి నాటికి ఇది ప్రజలకు వైద్య సేవలు అందించనుంది.

# హరీష్ కు సోషల్ మీడియాలో కౌంటర్లు

## మాకో ఎకరం ఇప్పించాలంటూ రిక్వెస్టులు

హైదరాబాద్, జూలై 22, రాజకీయాలన్నాక మాటలు మాట్లాడితే సరిపోదు. వాస్తవ పరిస్థితులు చెప్పాలి. కానీ తమ పార్టీ ప్రయోజనాలను, ప్రత్యర్థులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలంటే బురద చల్లడం ఒక్కటే మార్గం. తాము చెప్పిన మాటలు వంద మందిలో పది మంది అయినా నమ్ముతారని కావచ్చు. తాజాగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేసిన కామెంట్స్ కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఆంధ్రప్రదేశ్ లో పది ఎకరాల భూమి వచ్చేదని, కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి, అక్కడ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సీన్ రివర్స్ అయిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎకరా భూమి అమ్మితే తెలంగాణలో రెండు ఎకరాల భూమి వస్తుందని హరీశ్ రావు అన్నారు. ఈ అకౌంట్ వెనుక ఉంది ఎవరో తెలుసా? నాడు చంద్రబాబు కూడా... అయితే 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లోనూ అక్కడ ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు ఇదే మాట మాట్లాడారు. ఏపీలో నాలుగు ఎకరాల భూమి అమ్మితే తెలంగాణలో ఎకరం భూమి వస్తుందని పదే పదే ఆయన ఎన్నికల ప్రచారంలోనూ పదే పదే చెప్పారు. అయితే హరీశ్ రావు తెలంగాణలో ఎక్కడ భూముల ధరలు తగ్గాయో చెప్పాలని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూముల ధరలు ఎక్కడ పెరిగాయో చెప్పాలని, అలాగే తెలంగాణలోనూ తగ్గిన భూముల ధరలు ఎక్కడో చెప్పాలన్నారు. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం స్తబ్దుగా ఉన్న సమయంలోనూ హైదరాబాద్ లో భూముల ధరలు ఏమాత్రం తగ్గలేదని చెబుతున్నారు. అలాగే తెలంగాణలోనూ మారుమూల ప్రాంతాల్లో భూముల ధరలు ఏమాత్రం తగ్గలేదని, కేవలం ప్రచారం చేసినంత మాత్రాన జనం నమ్మరని కాంగ్రెస్ పార్టీ నేతలు అంటున్నారు. దమ్ముంటే తమ సవాల్ కు సిద్ధం కావాలని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో పది ఎకరాల భూమిని అమ్ముదామని, ఇక్కడ ఆ సొమ్ముతో కనీసం రెండు ఎకరాలు కొంటే తాము పదవులకు రాజీనామా చేస్తామని ఛాలెంజ్ చేస్తున్నారు. హరీశ్ రావు ఊదర గొట్టే మాటలు మానుకోవాలంటూ హెచ్చరిస్తున్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కంటే ఇప్పుడు భూముల ధరలు రెట్టింపయిన విషయాన్ని మీకు అత్యంత సన్నిహితులైన రియల్ ఎస్టేట్ వ్యాపారులన కనుక్కోవాలంటూ సోషల్ మీడియాలో సవాల్ విసురుతున్నారు.

# హెచ్ సీఏలో ఏం జరుగుతోంది

## దారి మళ్లుతున్న నిధులు

## జిల్లాల్లోనూ వాళ్లే సభ్యులు.. వాళ్లే ఆటగాళ్లు..

హైదరాబాద్, జూలై 22, కొన్ని రోజులుగా హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారం ప్రధానంగా చర్చల్లో నిలుస్తోంది. హెచ్‌సీఏ అవినీతి, అక్రమాలపై ఇప్పటికే సీఐడీ విచారణ చేస్తోంది.

ఈ క్రమంలో హెచ్‌సీఏ అక్రమాలు తవ్వుతున్న కొద్దీ ఒక్కొక్క టిగా బయటపడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి లక్ష్యాన్ని నిర్వీర్యం చేస్తూ జిల్లాల్లో, గ్రామీణ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారుల భవిష్యత్‌ను హెచ్‌సీఏ ఫణంగా పెట్టింది. తద్వారా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడింది. ఎన్నో ఏళ్లుగా జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి నిర్లక్ష్యానికి గురవుతున్నప్పటికీ హెచ్‌సీఏ అధ్యక్షు డిగా జగన్‌మోహన్‌రావు ఎన్నికైన తర్వా త ఇది మరింత దిగజారిపోయింది. అధికారిక లెక్కల్లో నిధులు కేటాయిస్తున్నప్పటికీ నిధుల విని యోగం మాత్రం మచ్చుకు కూడా కనిపించడంలేదు. హెచ్‌సీఏ జిల్లాల్లోని క్లబ్‌లకు పేరుకే నిధులను ప్రకటించి చేతు లు దులుపుకుంటోంది. ప్రతిభ ఉన్న క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చేయాల్సిన హెచ్‌సీఏ తన బాధ్యతను విస్మరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి ఉన్న పిల్లల్లో క్రికెట్‌లో నైపుణ్యం పెంపొందించకుండా అవినీతి, అక్రమాలకు కేంద్రంగా నిలిచింది. ప్రతీ సంవత్సరం జిల్లా క్లబ్‌లు నిర్వహించే సమ్మర్ క్యాంపులకు హెచ్‌సీఏ నిధులు కేటాయిస్తుంది. 2024 ఏప్రిల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల కోసం గానూ ఒక్కో జిల్లా క్లబ్‌కు రూ.15లక్షలు మంజూరు చేసింది. ఆయా జిల్లాల్లోని 28 సెంటర్లలో 30 రోజుల పాటు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తారు. వరంగల్ జిల్లాలో 6, మహబూబ్‌నగర్‌లో 4, మెదక్‌లో 3, నిజామాబాద్‌లో 3, కరీంనగర్‌లో 3, ఖమ్మంలో 3, ఆదిలాబాద్‌లో 3, హైదరాబాద్‌లో 5 సెంటర్లలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఒక్కో లూ క్యాంపులో 80 నుంచి 100 మంది పిల్లలకు శిక్షణ ఇస్తారు. దీనిలో బాలలకు సంబంధించి అండర్ అండర్ అండర్? బాలికలకు సంబంధించి అండర్ అండర్ శిక్షణ నిర్వహిస్తారు. అయితే ప్రణాళికాపరంగా అంతా బాగానే ఉన్నా..దీన్ని ఆచరించడంలో మాత్రం హెచ్‌సీఏ తీవ్ర నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోంది. కేవలం పేరుకే జిల్లాల్లో నిర్వహించే సమ్మర్ క్యాంపుల కోసం నిధులు కేటాయిస్తుంది. కానీ ఖర్చు చేసి పిల్లలకు శిక్షణ మాత్రం ఇవ్వదు. సమ్మర్ క్యాంపుల పేరుతో తూతూమంత్రంలా శిక్షణను నిర్వహించి చేతులు దులుపుకుంటోంది. జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి చేయకపోగా సమ్మర్ క్యాంపులు, టోర్నమెంట్ల పేరిట ప్రతి ఏటా కోట్లాది రూపాయల అవినీతికి హెచ్‌సీఏ పాల్పడుతున్నదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపిస్తున్నది.

వాస్తవానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేవలం హైదరాబాద్ జిల్లాకే పరిమితం కావాలి. కానీ తెలంగాణలోని అన్ని జిల్లాల క్లబ్‌లు హెచ్‌సీఏ ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నాయి. అయితే హెచ్‌సీఏ పరిధిలో మొత్తం 216 క్లబ్‌లు ఉన్నాయి. వాటిలో కేవలం 8 మాత్రమే జిల్లాల క్లబ్‌లు పనిచేస్తున్నాయి. ఈ గణాంకాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధిపై హెచ్‌సీఏ నిర్లక్ష్యం, అన్ని జిల్లాల క్లబ్బులపై ఆధిపత్య ధోరణి స్పష్టమవుతున్నది. దీనికి తోడు మొత్తం 216 క్లబ్బుల్లో 57 క్లబ్బులు సస్పెండ్ అయ్యాయి. సస్పెండ్ అయిన క్లబ్బులను కొనసాగించడం, ఫేక్ క్లబ్‌ల నిర్వహణలో హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు కీలకంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే ఆయా జిల్లాలకు ఉన్న ఒక్క క్లబ్బుల నిర్వహణలోనూ అవినీతి, అక్రమాలకు హెచ్‌సీఏ తెర లేపింది. పేరుకే జిల్లాల క్లబ్బులు, వాటిలో ఉండే సభ్యులందరూ హైదరాబాద్‌కు చెందిన వారే కావడం గమనార్హం. జిల్లా క్లబ్బుల్లో స్థానికులకు చోటు లేకుండా హెచ్‌సీఏకు సంబంధించిన వ్యక్తులు కొనసాగుతున్నారని టీసీఏ ఆరోపిస్తుంది. దీంతో జిల్లాల క్లబ్బులకు కేటాయించిన నిధులు దుర్వినియోగం కావడానికి మరింత అవకాశం ఉంది. సభ్యులకే కాదు జిల్లా క్లబ్‌లోని ఆటగాళ్లు కూడా హైదరాబాద్‌కు చెందిన వారే ఉంటున్నారనే ఆరోపణ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. హెచ్‌సీఏ పరిధిలోని ఆటగాళ్లనే జిల్లా క్రికెట్ క్లబ్ తరఫున బరిలో దింపుతున్నారు. ఈక్రమంలో జిల్లా క్లబ్‌ల్లో ఆడేందుకు క్రీడాకారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని టీసీఏ ప్రధానంగా ఆరోపిస్తోంది. దీంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులకు అవకాశాలు లేకపోవడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధి కుంటుపడుతోంది. ఇప్పటికైనా హెచ్‌సీఏ ఆధిపత్యాన్ని తగ్గించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని క్లబ్‌లను ఏర్పాటు చేసి ఆసక్తి గల అభ్యర్థులకు సరైన శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి.

# ఆ ఇద్దరే...

## నేతలంతా సైలెంట్...

హైదరాబాద్, జూలై 22, తెలంగాణలో అపోజిషన్ బీఆర్ఎస్..అధికార కాంగ్రెస్‌తో ఢీ అంటే ఢీ అంటోంది. పార్టీ మీద, అతినేత మీద వస్తున్న విమర్శలు, ఆరోపణలను ఎదుర్కోవడంలో అయినా..ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రశ్నించడంలో అయినా..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు ముందుంటున్నారు. అయితే పదేళ్లు పవర్‌లో ఉన్నప్పుడు అధికారం అనుభవించిన చాలా మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలెవరు తమంతట తాముగా ఏ కార్యక్రమం చేయడం లేదట. పార్టీ నేతలకు, క్యాడర్‌కు ఏ ఇబ్బందులు వచ్చినా, అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వేధింపులు ఎదురైనా కేటీఆర్, హరీశ్‌రావు తప్ప మిగతా ముఖ్య నేతలు పెద్దగా స్పందించడం లేదట. తమ తమ జిల్లాల్లో జరుగుతున్న సంఘటనలపై కూడా పైనుంచి ఆదేశాలు వచ్చే వరకు మనకెందుకులే అన్న ధోరణితో ఉంటున్నారట బీఆర్ఎస్ కీలక లీడర్లు. మల్కాజ్‌గిరిలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య వివాదం చెలరేగింది. బోనాల పండగ చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ కాస్త ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌పై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడి చేశారని అంటున్నారు. తమ పార్టీ నేతపై దాడి జరిగిందన్న విషయం తెలుకున్న వెంటనే ఖమ్మం పర్యటనలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా మల్కాజ్‌గిరిలోని కార్పొరేటల్ సునీత ఇంటికి వెళ్లి ఆమె భర్త రాము యాదవ్‌ను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే తమ పార్టీ నేతపై కాంగ్రెస్ లీడర్లు దాడి చేశారన్న విషయం తెలిసినా హైదరాబాద్‌లోని పార్టీ ముఖ్యనేతలు మందు సైలెంట్‌గా ఉండిపోయారట. కనీసం ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం కూడా చెయ్యలేదట. కానీ కేటీఆర్ వెళ్లి వాళ్లను పరామర్శించి వచ్చాక అప్పుడు హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు మేల్కొన్నారట. అది కూడా కేటీఆర్ చెబితే కానీ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలు కదలలేదని తెలుస్తోంది. మన పార్టీ నేతలపై దాడి జరిగితే ఎందుకు స్పందించలేదని కేటీఆర్ వారిని ప్రశ్నించినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. అందులోనూ బీసీ వర్గం నేతపై దాడి జరిగితే కనీసం పార్టీలోని ఆ సామాజికవర్గం నేతలు కూడా స్పందించరా అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేటీఆర్ చెప్పిన తర్వాత మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ తదితరులు అప్పుడు మల్కాజ్‌గిరికి వెళ్లి దాడిలో గాయపడ్డ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్‌ను పరామర్శించారని తెలుస్తోంది. ఇదే పని ముందు చేసి ఉంటే బాగుండేదన్న చర్చ పార్టీలో జరుగుతోంది. ఈ ఒక్క ఇష్యూలోనే కాదు చాలా అంశాల్లో, చాలా సందర్భాల్లో కేటీఆర్, హరీశ్‌రావులు మినహా మిగతా ముఖ్యనేతలంతా తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న చర్చ బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై వేధింపులు ఎక్కువయ్యాయని వాపోతోంది క్యాడర్. పార్టీ నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టినా మిగతా నేతలు పెద్దగా స్పందించడం లేదని అంటున్నారు. అప్పుడు కూడా కేటీఆర్ లేదంటే హరీశ్‌రావులు చెబితే తప్ప ముఖ్య నేతలెవ్వరు రెస్పాండ్ కావడం లేదని చెబుతున్నారు. ఇలా ప్రతిసారి పైనుంచి ఆదేశాలు వస్తేనో.. అధిష్టానం చెబితేనో తప్ప మిగతా సందర్భాల్లో తమకెందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటున్నారట బీఆర్ఎస్ నేతలు. అధికార కాంగ్రెస్, బీజేపీ నుంచి పార్టీ అధినేత కేసీఆర్ లేదంటే మిగతా వారిపై విమర్శలు, ఆరోపణలు చేసిన సందర్భాల్లోను పైనుంచి చెబితే ముఖ్యనేతలు రియాక్ట్ కావడం లేదని లేదని తెలుస్తోంది. ఇలా అన్నీ కేటీఆర్, హరీశ్‌రావులే చూసుకోవాలంటే కష్టమేనని, అన్నింటికీ వాళ్లే స్పందించాలంటే అయ్యే పని కాదని పార్టీ ముఖ్య నేతల్లో మార్పు రావాలన్న టాక్ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపాటు

హైదరాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మరోసారి తన అసలు నిజ స్వరూపాన్ని బయటపెట్టాడు . బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9 వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యం అంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడు లో జరిగింది. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి ..ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తాం..లేదా దీనిని సాధించిపెట్టింది. సుప్రీంకోర్టు లో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పారని అన్నారు.

రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం , గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశం. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది బరబర్ రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తాం. అనాడు మండల్ కమిషన్ తీసుకొస్తే కమండల్ అన్నది మీరే. మళ్ళీ మీ యొక్క వక్ర బుద్ధిని బీసీ ల పట్ల కుట్రను బయటపెట్టారు. తెలంగాణ లోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రిసర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరుతున్న. బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిందే . గతంలో జనహిత అభియాన్ కేసులో ఈడబ్లుఎస్ సందర్భంగా స్పష్టంగా చెప్పింది. ప్రామాణిక నివేదిక ప్రకారం సమాచారం సుప్రీంకోర్టు లో ఉంది. మభ్యపెడుతుంది మీరు.. ముఖ్యమంత్రి బీసీ అన్నది మీరు సిఎల్పీ నాయకుడు బీసీ ఇవ్వంది మీరు పార్టీ అధ్యక్షు పదవి కూడా బీసీ లకు ఇవ్వని మీరు.. మండల వ్యతిరేకించిన మీరు బీసీ లకు వ్యతిరేకంగా ఫ్యూడల్ పార్టీ లో ఉన్నారని అన్నారు.

సామాజిక న్యాయంతో కాంగ్రెస్ తోనే సాధ్యం..సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ. మా ముఖ్యమంత్రి రెడ్డి అయితే ఎస్సీ ఉప ముఖ్యమంత్రి మా పీసీసీ అధ్యక్షుడు బీసీ ఉన్నారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నానని అన్నారు.

## రోజా అరెస్టుకు రంగం సిద్ధం

### రోజాపై శాప్ ఛైర్మన్ రవినాయుడు సంచలన వ్యాఖ్యలు

తిరుపతి మాజీ మంత్రి ఆర్కే రోజాపై శాప్ ఛైర్మన్ రవినాయుడు సంచలన వ్యాఖ్యలు చేసారు. క్రీడా శాఖ మంత్రిగా రోజా చేసిన అవినీతి బయటపడుతోంది. రోజా అవినీతిపై విచారణ జరుగుతోంది. ఆడుదాం – ఆంధ్రా పేరుతో కోట్ల రూపాయలు తినేసిన రోజా జైలుకెళ్ళడం ఖాయం. ఆగష్టు 10వతేదీలోగా రోజా జైలుకెళ్ళడం ఖాయం. రోజా అరెస్ట్ కు వారెంట్ సిద్ధమవుతోంది. రోజులు లెక్కబెట్టుకో రోజా అని హెచ్చరించారు. క్రీడా శాఖ మంత్రిగా ఒక్క స్టేడియం అయినా రోజా నిర్మించారా..? రోజా నగరికి టూరిస్ట్. నిత్యం తమిళనాడులోనే ఉంటున్నారు. ఎమ్మెల్యే గాలిభానుప్రకాష్ పై రోజా వ్యాఖ్యలు క్షమించరానిది. రోజమ్మా నీకు దమ్ముంటే గాలిభాను సవాల్ ను స్వీకరించాలి. రోజా వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. చంద్రబాబును ఏకవచనంతో రోజా మాట్లాడడం కరెక్ట్ కాదు. ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాం. పరిశ్రమలు వస్తున్నాయి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడాన్ని వైసిపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు . గత మూడునెలలుగా జగన్ వికృత చేష్టలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. వైసిపి నేతలు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యం

**తెలంగాణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, వారి నాయకత్వాన్ని పటిష్టం చేయడం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు**



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారం షాద్‌నగర్‌లోని రెడ్ రోస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఈ నియోజకవర్గంలో ఐదు పెట్రోల్ పంపుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించడం మహిళలకు పెద్ద మైలురాయి లాంటిదని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు అందించబోతున్నామని, మొదటి సంవత్సరంలోనే రూ.20 వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. అదే విధంగా ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇవ్వబోతున్నామని, తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్లకు పైగా మహిళా సంఘాలకు ఇచ్చామని అన్నారు.




స్థానిక శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, 15 రకాల వ్యాపారాలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా మహిళలను వ్యవస్థాపకులుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని, ఆ బస్సులకు మహిళలను యజమానులుగా చేయడం ద్వారా మహిళా సంఘాల కోసం ఇప్పటికే 150 బస్సులను కొనుగోలు చేసిందని ఆయన అన్నారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో బ్యాంకు లింకేజీల ద్వారా మహిళా సంఘాలకు రూ.1,000 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించనున్నామని చెప్పారు. ప్రతి గ్రూపుకు రూ.20 లక్షలు లభించే అవకాశం ఉందని, గ్రూపు సభ్యులు సమిష్టిగా మంచి యూనిట్లను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పురోగతికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలానికి ఒక గిడ్డంగిని నిర్మించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన నది అన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, డీఆర్‌డీఓ పీడీ శ్రీలత, అన్ని పొదుపు సంఘాల సభ్యులు. స్థానిక నాయకులు

## జైలు గోడల నడుమ నిర్బంధంలోనూ తెలంగాణ నినాదాన్ని వినిపించిన దాశరథి

### కొనియాడిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్ జూలై 22 నా తెలంగాణ కోటి రతనాల వీణ' ? అంటూ తెలంగాణ గరిమను, తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిన గొప్ప తెలంగాణ కవి, దాశరథి కృష్ణమాచార్య అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు.. దాశరథి శత జయంతి సందర్భంగా వారి కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. కవిగా, రచయితగా, తెలంగాణ అస్మితను, తన ప్రాంత ప్రజల కష్టాలను, ప్రపంచానికి వినిపించిన తెలంగాణ గర్వించదగ్గ భూమి పుత్రుడు దాశరథి అని కేసీఆర్ అన్నారు. జైలు గోడల నడుమ నిర్బంధంలోనూ తెలంగాణ నినాదాన్ని వినిపించిన గొప్ప వ్యక్తి దాశరథి అని అన్నారు.. పీడితులు దుఃఖితుల కోసం తన కలాన్ని అందించిన దాశరథి కృష్ణమాచార్య కృషిని రేపటి తరాలు గుర్తు చేసుకునేలా, వారి పేరున అవార్డును నెలకొల్పి ప్రతీయేటా వారి జయంతి రోజున లబ్ద ప్రతిష్టులైన సాహిత్యకారులకు అందించాలని, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించి అమలు చేసిందని కేసీఆర్ అన్నారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ తెలిపారు.

# రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కరించాలి

## అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటాం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై – 22 (ప్రజాబలం ప్రతినిధి)**భూ భారతిలో భాగంగా రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. భూ భారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణాపై జిల్లాలోని ఆర్డీఓలు, ఆయా మండలాల తహసీల్దార్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ భారతి చట్టంలో భాగంగా ఇటీవల జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతి పై మండలాల వారిగా ఆరా తీశారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. భూభారతిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్జీలను పరిష్కరిస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్లు తమ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా అయ్యేలా తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇసుక, మొరం అక్రమ మైనింగ్ పై దృష్టిపెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రామ్ చందర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో జోడేడ్ల లా పరుగులు పెడుతున్న అభి వృద్ధి, సంక్షేమం

### పిసిసి అధికార ప్రతి నిధి పల్లె రాంచందర్ గౌడ్



హైదరాబాద్ జూలై 22 ( )బీసీఎం రేవంత్ రెడ్డీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంది స్తుందని టిపిసిసి అధికార ప్రతి నిధి పల్లె రాంచందర్ గౌడ్ తెలిపారు మంగళవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ సన్న బియ్యం తో దేశంలోనే రికార్డ్ సాధించా మని ఆయన పేర్కొన్నారు,రేషన్ కార్డు ల ద్వారా రాష్ట్రం లోని 93లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. పేదలు, ఆర్థి కంగా వెనుక బడిన మధ్య తరగతి వర్గాల అభి వృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పల్లె వివరించారు. 18నెలల ప్రభుత్వ కాలంలో ఓ వైపు అభి వృద్ధి, మరో వైపు సంక్షేమం జోడేడ్ల లా పరుగులు పెడుతుందని అన్నారు. రైతులు పేదల, కంటే తమకు ఏది ముఖ్యం కాదని చెప్పారు.రైతు బంధు పతకం ద్వారా పెట్టుబడి సాయం కింద కేవలం 9రోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాలో జమచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో రహదారుల అభి వృద్ధికి విద్యా వైద్యం కోసం పాటు పడుతున్నామని రాంచందర్ గౌడ్ వివరించారు. బీసీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కుల గణ న నిర్వహించి న విషయాలు అనేకం ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందుతున్నాయని చెప్పారు త్వరలో జరిగే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దే విజయమనే దీమాను పల్లె రాంచందర్ గౌడ్ వ్యక్తం చేశారు.

# కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

సూర్యాపేట జూలై 22 :సూర్యాపేట జిల్లా మెల్ల చెర్వు మండలం రామాపురం గ్రామంలో ఒక షెడ్ లో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాను స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సాయం తో అరెస్టు చేసారు?మేళ్లచెరువు మండలం రాంపురం గ్రామానికి చెందిన తోట శివ శంకర్ అను వ్యక్తి సూర్యప్రకాష్ అను వ్యక్తి ఇల్లు మరియు షెడ్ లో సుమారు 832 లీటర్ల స్పిరిట్ ను నిల్వ ఉంచారు?ఖాళి బాటిల్స్ లో స్పిరిట్ ను నింపి క్యాప్స్ బిగించి నకిలీ లేబుళ్ల ని అతికించి అమ్మే ప్రయత్నం చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేర కు హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సూపరింటెంట్ అంజి రెడ్డి ఆధ్వర్యం లో హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తో కలసి సంయుక్తం గా దాడులు నిర్వహించారు..ఈ దాడుల లో 832 లీటర్ల స్పిరిట్ తో పాటు 326 లీటర్ల బాటిల్ లో నింపబడిన 38 కాటన్ల ఎఇ విస్కీ బాటిల్స్ ను నకిలి లేబుల్స్ మరియు ఎక్సైజ్ హీల్స్ తో పాటు స్వాధీనం చేసుకున్నారు..

# ఆలయాల నిర్మాణం కోసం అధ్యయనానికి దేశ వ్యాప్తంగా కమిటీ

× సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఎపి ప్రభుత్వం ఆమోదం

× టిటిడి ఈఓ శ్యామలరావు వెల్లడి

తిరుపతి జూలై 22 దేశ వ్యాప్తంగా ఆలయాల నిర్మాణం కోసం అధ్యయనానికి కమిటీ వేశామని టిటిడి ఈఓ శ్యామలరావు చెప్పారు. మంగళవారం తిరుపతిలో మీడియా తో మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఎపి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. వైకుంఠ క్యూ కాంప్లెక్స్–3 నిర్మాణంపై కమిటీ, అలిపిరి దగ్గర మౌలిక సదుపాయాల కల్పనకు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామని, ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభం అవుతుందని, రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. అన్యమత ఉద్యోగుల అంశంలో కఠినంగా వ్యవహరిస్తామని, అన్యమత ఉద్యోగుల ఇంక్రీమెంట్లలో కొంతమందికి కోత జరుగుతుందని అన్నారు. కొంతమంది అన్యమత ఉద్యోగులు విఆర్ఎస్ తీసుకునేందుకు ముందుకు వచ్చారని టిటిడి ఈఓ శ్యామలరావు పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు**

**విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ పై రివ్యూ చేసిన మంత్రి పొంగులేటి**




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 22 (ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్రంలో నిర్వహించిన రెవెన్యూ సంస్థలు ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం సచివాలయం నుంచి భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎస్ కే. రామకృష్ణా రావులతో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంత వరకు భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి భూ సమస్యల పై 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని4 క్యాటగరిలలో విభజించి వాటిని నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.



మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపుతారని , అక్కడ జరిగే చిన్న చిన్న సంఘటనల కారణంగా ప్రభుత్వంపై విశ్వాసం తగ్గే ప్రమాదం ఉన్నదని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు భోజనం అందించే అంశంలో ప్రభుత్వం జారీ చేసిన కామన్ డైట్ మెన్యూ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో ఉపాధి హామీ ద్వారా తొలగించాలని మంత్రి ఆదేశించారు.

పాఠశాలల్లో ఎక్కడ పాములు వచ్చే అవకాశం లేకుండా చూడాలని సూచించారు. పాఠశాలలో త్రాగునీటి సరఫరా సరిగా ఉండేలా చూడాలని, నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,

జిల్లా అధికారులు రెగ్యులర్ గా రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేస్తూ విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే డైట్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.

సీ.ఎస్. కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని, హాస్టల్స్ లో ఉన్న ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజమనోహర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, డీఆర్డీఓ శేషాద్రి, డీ డబ్ల్యూ ఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, డీపీఓ షర్ఫుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు 9398684240**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై – 22(ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు, వరదలు, ఆపద సమయాల్లో జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందించేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో టోల్ ఫ్రీ నెంబర్ 24 లి 7 అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రజలు అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నంబర్ కు 9398684240 కాల్ చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## 27 వ తేదీన రాజన్న కోడెల వితరణ.

**వెబ్సైట్లో రైతులు దరఖాస్తు చేసుకోవాలి.**

**రాజన్న ఆలయ ఈవో రాధాబాయి.**



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** ఈ నెల 27వ తేదీన వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో గల రాజన్న గోశాలలోని కోడెలను రైతులకు వితరణ చేయనున్నట్లు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇన్చార్జ్ ఈవో రాధాబాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 200 కోడెలను ఆదివారం ఉదయం 08:30 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఆనుకుని ఉన్న జిల్లాల సన్నకారు, చిన్న కారు రైతులు అర్హులని స్పష్టం చేశారు. రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు మొదలు సంబంధిత ధ్రువపత్రాలతో ఆలయ వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

కోడలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్లు, పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రం జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు.

జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు.

కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా, పక్కగా చూసుకోవాలని సూచించారు.

# ప్రతి పథకం అర్హులైన రేదవానికి అందాలి :జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి జూలై 22:** ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు

మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీ.సీ. బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లోని సౌకర్యాలతో పాటు అధికారుల పర్యవేక్షణ, వన మహోత్సవం , ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15వ ఆర్థిక నిధులతో చేపడుతున్న పనులు, సీఎంఆర్ డెలివరీ లతో పాటు ఐటిఐ, ఏటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్) కేంద్రాల్లో ప్రవేశాలు తదితర అంశాలపై మంత్రులు అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం కింద భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి దిశగా అధికారులు పనిచేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిపెట్టుకొని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వంట గదులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, వంటలు చేసే క్రమంలో స్టెయిన్ లెస్ పాత్రలను వినియోగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గురుకులాలు, వసతి గృహాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే మటన్, చికెన్ వడ్డించే రోజుల్లో ప్రత్యేక అధికారులు కచ్చితంగా సందర్శించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15వ ఆర్థిక నిధులతో వైద్య సదుపాయాలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వృత్తిపరమైన కోర్సుల్లో శిక్షణకై ఐటిఐ, ఏటిసి లలో అత్యధిక ప్రవేశాలకై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా ఈత, తాటి చెట్ల మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , ఎం.సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి.**

**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును






త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్లో ఉండాలన్నారు,అత్యాచార, పొక్సో కేసులలో ధర్యాప్తును వేగవంత చేయాలని,నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు ఉంచాలని అన్నారు,లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని,ఎఫ్.ఎస్.ఎల్ పెండింగ్ రిపోర్ట్స్ పొంది, కేసులను ఫైనల్ చేయాలని అన్నారు,నెంబర్ పెండింగ్ కేసులలో సంభందిత మెజిస్ట్రేట్ లతో డిస్కస్ చేసి సిసి నెంబర్ లను తీసుకోవాలని యస్.హెచ్.ఓ లకు సూచించారు,ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్ లో మెళకువలు నేర్చుకోవాలని అన్నారు,నేరం జరిగిన వెంటనే నేరస్తాలనికి చేరుకొని, నేరస్థలంలో ఉన్న సాక్షాదారాలు చెరిగిపోకుండా ప్రొటెక్ట్ చేస్తూ నేరస్థల చిత్రపటాలు తీయించాలని, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సహాయాంతో ఆధారాలు సేకరించాలని అన్నారు. ఆస్తి సంభందిత నేరాలకు సంభందించి పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, పాపిలోన్ డివైస్ ను వినియోగించి, ఛాయిస్ ప్రింట్ ద్వారా వీలైనంన్ని ఎక్కువ కేసులను ఛేదించాలని అన్నారు. గ్రేవ్, ఆస్థి సంభందిత నేరాలలో నేరస్తుల ఫింగర్, అరచేతి ముద్రలు తప్పనిసరిగా చేకరించి, ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల నేరాలను ఛేదించడంలో ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం సిబ్బంది సేవలు అభినందనీయం అని అన్నారు,ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్లైన్ లో వీడియో కాల్స్ చేసి, పోలీసు అధికారులం అంటే నమ్మరాదని, ఏ పోలీసు అధికారులు వీడియో కాల్స్ చేయరాని గుర్తించాలని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లు ఉండవు, ఫిజికల్ అరెస్ట్ మాత్రమే ఉంటుందన్నారు. సైబర్ స్లేవరీ పేరుతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇతర దేశాలకు పంపి ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. జిల్లా ప్రజలు ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి.పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లు గా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ, మద్యం తాగి వాహనాలను నడిపే వాహన దారీలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు,సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అన్నీ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్మునిటీ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా., ఇంటి రక్షణకై ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో ప్రజలకు ఉపయోగపడే, వీధి రోడ్డుకు ఉన్న కెమెరాలను నేను సైతం కెమెరాలుగా జియో ట్యాగ్ చేయించేవిధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు,అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ. ప్రతి వెహికిల్ ను రెగ్యులర్ సర్వీస్ చేయించాలని, ఎలాంటి రిపేర్స్ ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ. వెహికిల్ పూర్తి స్థాయిలో కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామరావ్ ఉన్నారు,ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సైబర్ క్రైమ్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి ఇన్స్పెక్టర్ రవి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో 25వ తేదీ నుంచి శ్రావణమాస ప్రత్యేక పూజలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 25వ తేదీ నుంచి ఆగస్టు 22వ తేదీ వరకు శ్రావణమాసం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు రాజన్న ఆలయ ఈవో రాధాబాయి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యల వచ్చే అవకాశం ఉన్నందున మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

శ్రావణమాసంలో ప్రధాన కార్యక్రమాలు.

జూలై 25 వ తేదీ ( మొదటి శుక్రవారం) శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు.

జూలై 28వ తేదీ ( మొదటి సోమవారం) శ్రీ స్వామికి అభిషేకాలు, రాత్రి మహాలింగార్చన పూజ.

ఆగస్టు ఒకటవ తేదీ ( రెండవ శుక్రవారం) శ్రీ రాజరాజేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు.

ఆగస్టు 4 వ తేదీ ( రెండవ సోమవారం) ఉదయం 5:30 నిమిషాలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ స్వామి వారి ప్రత్యేక పూజలు.

ఆగస్టు 8వ తేదీ ( మూడవ శుక్రవారం) వరలక్ష్మీ వ్రతం, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు.

ఆగస్టు 9వ తేదీ( శనివారం), రాఖీ పౌర్ణమి.

ఆగస్టు 11వ తేదీ,( మూడవ సోమవారం) ఉదయం 5:30 నిమిషాల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు.

ఆగస్టు 15వ తేదీ,( నాలుగవ శుక్రవారం) శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు.

ఆగస్టు 16వ తేదీ ( శనివారం- శ్రీ కృష్ణాష్టమి), రాత్రి 8 గంటలకు శ్రీకృష్ణ లీలలు, ఉట్లు కొట్టే వేడుక.

ఆగస్టు 18 వ తేదీ ( నాగుల చవితి) ఉదయం 5:30 నిమిషముల నుండి మహన్యాస రుద్రాభిషేకం.

ఆగస్టు 19వ తేదీ ( ఆరుద్ర నక్షత్రం ) ఉదయం,5:30 నిమిషముల నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.

ఆగస్టు 21వ తేదీ ( మాస శివరాత్రి ), ఉదయం 5:30 నిమిషంలో నుండి మొహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.

ఆగస్టు 22వ తేదీ( శుక్రవారం), అమ్మవారికి ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు ముగుస్తాయి అని వేములవాడ రాజన్న ఆలయ ఈవో రాధాబాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం...



**కూకట్పల్లి (ప్రజాబలం ) జులై 22 :**సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మిస్టర్ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు.

మహామన మదన్మోహన్ మాల్వి 1928లో భారత దేశంలోని పేద వెనుకబడిన పిల్లలకు స్కౌటింగ్ అర్హత కల్పించాలని సంకల్పంతో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రారంభించారు. అప్పట్లో అది ఒక సాధారణ సంఘంగా కొనసాగుతున్నా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంఘంగా అభివృద్ధి చెందింది. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ సంస్థలు మిస్టర్ బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్ అనే కీలక పదవికి నియమితులయ్యారు. ఈ నియామకంతో ఆయనకు తూర్పు తీర రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు అప్పగించబడ్డాయి. తన దీర్ఘ అనుభవం పరిపక్వతతో మిస్టర్ బద్రీనాథ్ స్కౌటింగ్ ఉద్యమానికి కొత్త ఊపును తీసుకు వస్తారని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతాలలో యువత సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనేలా ఆయన ప్రణాళికలు రూపొందించనున్నారని తెలియజేశారు. ఆయన నాయకత్వంలో హిందుస్థాన్ స్కౌటింగ్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం యొక్క పరిపాలన వ్యవహారాల్లో డాక్టర్ ప్రవీణ్ ను స్టేట్ చీఫ్ కమిషనర్ గా డాక్టర్ సురేష్ ను స్టేట్ సెక్రటరీగా అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇద్దరూ తమ అనుభవంతో సంస్థకు మరింత బలాన్ని చేకూర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేంద్రస్థాయిని ప్రతినిధించే బాధ్యతలతో మిస్టర్ మహేందర్ నాయక్ ని నోడల్ అధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తన గత అనుభవం సంకల్పం సమర్థతను పరిగణలోకి తీసుకొని ఈ పదవికి ఎంపిక చేశారు. ముందున్న కార్యక్రమాల సమన్వయం, కేంద్ర మరియు ప్రాంతీయ విభాగాల మధ్య సమర్థవంతమైన సమాచార ప్రవాహం మరియు పర్యవేక్షణ బాధ్యతలు ఈ నూతన నియామకంతో మరింత బలపడనున్నాయి.

# తాండూరు లో భారీ వర్షం

తాండూరు నియోజకవర్గం లో నిన్నటి సాయంత్రం నుండి నేటి ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి తాండూరు నియోజకవర్గం లోని పలు లోతట్టు ప్రాంతాలాన్ని జలమమాయ్యాయి. మరో వైపు తాండూరు పట్టణంలో పర్వహించే చిలుకవాగు కబ్జా లకు గురి కావడంతో ప్రతి సారి వర్షం కురిసిన వెంబడే వరద నీరు రోడ్ల పై ప్రవహించి పలు కాలనీ లలో నీరు చేరుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. ముఖ్యంగా చిలుక వాగు కబ్జా కు గురికావడం తో తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గం బూరుద నీటితో నిండుకుంది. హైదరాబాద్ వైపు వేళ్ళు వాహనాలు బూరుద నీటిలో కొట్టుకుపోయాయి. అలాగే మిత్ర నగర్, గ్రీన్ సిటీ, మార్కండేయ కాలనీ లు తదితర కాలనీలు లలో వరద నీరు చేరుకొని కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది.దీనికి అంతటికి కారణం చిలుకవాగు కబ్జా కు గురికావడం ఒకవైపు అయితే పలు కాలనీ లలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం ఇందుకు కారణం. ప్రజలు దీని పై భారీగా విమర్శలు చేస్తున్నారు.

# భూవివాదంలో మహిళా రైతుకు బెదిరింపులు

పరిగి వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 97 లో కొందరు రీయాల్టర్లు పరిగి కి చెందిన జాహెదా బేగం అనే మహిళ రైతు భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నించారు.వీళ్ల గత 60 సంవత్సరాల నుంచి కబ్జలో ఉన్నట్లు భూమికి సంబంధించి అన్ని రిజిస్ట్రేషన్ పేపర్లు పాస్ బుక్ లు ఉన్నాయన్నారు. రీయాల్టర్లు కొన్న సర్వే నంబర్ 94 అయితే, వీల్లు కబ్జా చేసేందుకు ప్రయత్నించిన భూమి సర్వే నంబర్ 97లో తమ భుమి చుట్టు ఫెన్సింగ్ కోసం కడీలు పాతుకున్నారు.పాతిన కడీలను జెసిబితో రీయాల్టర్లు తొలగించారు .ఈ భూమి మేము కొన్నామని భుకాయిస్తు స్వంత భూమి రైతును బెదిరింపులకు పాల్పడుతున్నరని వాపోతున్నారు. వచ్చినప్పుడల్లా 40-50 మందిని తీసుకుని వచ్చి బెదిరిస్తున్నట్లు భూమి యజమాని బాదిత మహిళా రైతు తెలిపింది.తమ పిల్లలను ఏమైనా చేస్తారేమోనని భయపడుతుంది. ఈ విషయంపై పోలీస్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.గొడవలు పెట్టుకోవద్దని భూమి వివాదం సివిల్ మ్యాటర్ ఇరువురు కోర్టును ఆశ్రయించాలని చెప్పి పంపించారు.

# యాంటీ డ్రగ్స్ పై యువత యుద్ధం చేయాలి సదస్సులో పాల్గొన్న వక్తల పిలుపు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 22 :** యాంటి డ్రగ్స్ పై యువత యుద్ధం చేయాలని వక్తలు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డ్రగ్ డే అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యధిక యువత నేడు భారతదేశంలో ఉన్నారని తెలిపారు. యువత డ్రగ్స్ వైపు కాకుండా డాలర్ల వైపు దృష్టి సారించాలన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను కోల్పోవద్దన్నారు. కాలేజీ విద్యార్థులు నిర్ధిష్టమైన గోల్ పెట్టుకుని లక్ష్య సాధన వైపు దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ తీసుకున్న అమ్మిన అధికారులు,పోలీసుల దృష్టికి తీసుకెళ్లి నేరాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల శ్రీనివాస్ హాస్పిటల్ సూపరిండింట్, వేల్పుల సత్యం ఏ.జి.పి,డాక్టర్ చంద్రశేఖర్ డ్రగ్స్ కో ఆర్డినేటర్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాబన్న, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఉపాధ్యక్షుడు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సి.ఈ. ఓ తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీ.ఈ.ఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు,ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, ప్రోగ్రామ్ డైరెక్టర్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ కొల్లూరి రవి కుమార్,దర్శనాల నవీన్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించే అలై బలై ఆహ్వాన పత్రిక అందుకున్న బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ, పుట్ట శివశంకర్



**కూకట్ పల్లి (ప్రజాబలం ) జూలై 22 :**ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనారిటీల వర్గీకరణ కోసం, అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు, బలహీన, పీడిత వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కి సన్మానం కార్యక్రమం ఓల్డ్ బోయిన్పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో నిర్వహిస్తున్న అలై బలై కార్యక్రమానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను కూకట్ పల్లి బిజెపి పార్టీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, శేర్లింగంపల్లి నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు పుట్ట శివశంకర్, బిసి సంఘ నాయకులు వెంకట నరసింహ రావు, నాగమల్లేశ్వర రావు, టైలర్ మల్లేష్. కే.రాఘవేంద్ర చారి తదితరు బీసీ నాయకులు అందరిని తీసుకొని రావాలని ఆహ్వానించడం జరిగింది, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ రాజకీయాలకు కులాల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి ఎస్ సి, ఎస్ టి, బీసీ, మైనారిటీ సోదర, సోదరీమణులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలియజేశారు.

# మంత్రి వర్యా మా వసతి గృహం పరిస్థితి ఇది

## మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు

## ఇదివరకే పత్రికల్లో వసతి గృహం గురించి కథనాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 22 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలో గల, ముదిమాణిక్యం గ్రామంలో ఎస్సీ,బాలుర వసతి గృహం ఇది, గత 15 ఏళ్ల కిందట అరకోరా వసతులు ఉన్న, అద్దె భవనంలో ప్రారంభించారు , అప్పటినుంచి ఇప్పటివరకు బాలురు అందులోనే కొనసాగుతున్నారు, ప్రస్తుతం ఈ వసతి గృహంలో 70 మంది విద్యార్థులు, వసతి పొందుతున్నారు, బాలురు ఇప్పుడు ఆ వసతి గృహంలో ఉండడానికి భయపడుతున్నారు, భవనం శిథిల వస్థకు చేరి, వర్షానికి నీరు, కారుతుండగా, గోడల్లోకి నీరు చేరి పెచ్చులు ఊడుతున్నాయి, ఈ నియోజకవర్గానికి ప్రాతిద్యమహిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రత్యేక చొరవ తీసుకొని, ఈ యొక్క వసతి గృహాన్ని మార్చాలని, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నరని, ఇదివరకే పత్రికలో వార్తలు వచ్చిన, సంబంధిత అధికార యంత్రాంగానికి మా గోడు వినిపించడం లేదేమో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ జాతీయ రహదారి 161 పక్కన విద్యార్థులకు, ఎన్నో సౌకర్యవంతమైన, విలాసవంతమైన, పాలిటెక్నిక్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, గురుకుల పాఠశాలు నిర్మిస్తూ, పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న, మోడల్ స్కూల్,ను కస్తూరిబా,స్కూల్ ను సందర్శించి, వాటి మరమ్మతుల గురించి, అధికారులకు పలు సూచనలు చేస్తూ, ముదిమాణిక్యం,గ్రామంలో ఉన్న అద్దె భవన వసతి,గృహాన్ని మాత్రం పట్టించుకోకపోవడం


చాలా బాధగా ఉందని, ఈ వసతి గృహంలో వసతి పొందుతున్న విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, అసలే వర్షాకాలం వర్షాలు పడుతుండడంతో,శితిల అవస్థకు చేరిన ఈ వసతి గృహం ఎప్పుడు కూలిపోతుందోనని, భయపడుతూ, మేము చదువు మీద శ్రద్ధ కంటే, రాత్రులు సరిగా నిద్ర పోక దీని గురించే ఆలోచిస్తూ ఇందులో జీవనం కొనసాగిస్తున్నాం, మాకు చదువు మీద ఉన్న శ్రద్ధతో, మా తల్లిదండ్రులు వద్దు ఈ వసతి గృహం నుండి రండి అని ఎంత చెప్పినా, మండలంలోని వివిధ గ్రామాలనుండి వచ్చి ఉన్న మేము ఇక్కడ విద్యాభ్యాసం మాకు చాలా బాగా ఉండటంతో, మేము ఇక్కడ నుండి వెళ్ళలేకపోతున్నాం, కాబట్టి ఇప్పటికైనా మా పై దయతలంచి, ఈ వసతి గృహం నుండి, ఇదే గ్రామంలో వేరే వసతి గృహంలోకి, మార్చాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను వేడుకుంటున్నారు...

## స్థలాలపై కన్నేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గానికి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు నెలకు 4 కోట్ల రూపాయలు రావాల్సి ఉన్న 80 లక్షలు ఇచ్చి అభివృద్ధి చేయమంటే ఎలా జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. గడిచిన 18 నెలల్లో అభివృద్ధి చేయడం మరచి బ్యానర్లు పెట్టి డబ్బులు వృధా చేశారు తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. తనని నియోజకవర్గంలోని హౌసింగ్ బోర్డు స్థలాలను ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు పైగా అమ్మేశారని, మరో 5000 కోట్ల రూపాయల విలువ చేసే స్థలాల పైన రేవంత్ రెడ్డి కన్నువేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఖరికి కేపి.హెచ్.బి కాలనీ లో 18 గజాలు, 36 గజాలను సైతం వదలడం లేదని అన్నారు. రోడ్డు నెంబర్ 2 లో గుడికి ఆనుకొని ఉన్న స్థలాన్ని సైతం అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు, మంచినీటి పైప్లైన్ తో పాటు నూతన డ్రైనేజీ నిర్మాణాలు సైతం చేపట్టామని ఇప్పుడు వీరు మాత్రం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వంద ఫీట్ల రోడ్డు చూపెట్టి హౌసింగ్ బోర్డ్ అధికారులు ప్రజలను మోసం చేస్తూ వేలం వేస్తున్నారని స్థలాన్ని చూసేసరికి 40 ఫీట్ల రోడ్డు చూపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన బుద్ధిని మార్చుకోకపోతే కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

# మణికొండ మారుతి నగర్ లో ఖబ్జాలు









**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 జూలై 2025**మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా పుప్పాలగూడ మారుతి నగర్ కాలనీ సందర్శించడం జరిగింది. స్థానికుల పిర్యాదు మేరకు: మారుతి నగర్ కాలనీ లే ఔట్ ప్రకారం పార్కు కొరకు 1100 గజాలు కేటాయించగా 2012 లో ఇట్టి పార్కుకి శంకుస్థాపన జరగడం, తదుపరి పార్కు అందుబాటులోకి రాని కారణంగా కాలనీ సంక్షేమ సంఘం మరియు కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య పలుమార్లు అధికారుల దృష్టికి తేగా అతి కష్టం మీద 600 గజాలు పార్కు కేటాయించడం జరిగిందనీ ప్రజలు అవక్కైనారు. మారుతీ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2, 3 మరియు 4 ఎలక్ట్రికల్ పోల్స్ తో సహా ఆక్రమణకు గురికాబడ్డాయి. ముఖ్యంగా రోడ్ నెంబర్ 2 చివరన ఒక బిల్డర్ పూర్తిగా ఆక్రమించడం జరిగింది. తెలంగాణ లోనే ప్రఖ్యాతి గాంచిన బోనాల పండుగ వాతావరణంలో కూడా మారుతి నగర్ కాలనీ మురికి కుపమై దోమలకు నిలయమైనను అధికారులు స్పందించక పోవడం ప్రత్యేకత అని స్థానికులు తెలియ పరచారు. కావున మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్ట గలరని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది లేనియెడల బి.ఆర్.ఎస్ పార్టీ చట్ట పరిధిలో చర్యలు చేపట్టడం జరుగుతుంది హెచ్చరిస్తూ, నేటి కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, రాజకీయ సలహాదారుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, మహేశ్వరం బాబు రావు, బండమీది మల్లేశ్, మాల్యాద్రి నాయుడు, మహేశ్వరం సుమన్, అశోక్, యాలల కిరణ్, ఆరిఫ్ మహమ్మద్, భాను చందర్, బిట్లు రాజు, బొడ్డు శ్రీధర్ తది తరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కలెక్టర్లతో సమీక్ష




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 22:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం,మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

**సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...**

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మొక్కజొన్న విత్తనాలతో రైతు కుదేలు

తిరుపతి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామానికి చెందిన రైతు నాయిని వెంకన్న సంతులాల్ పోడు తండా గ్రామంలో ఏడుఏకరాలు మొక్కజొన్న వేసిన 20 రోజులు తర్వాత మొక్కజొన్న చనిపోతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

మధిర ట్రేడర్స్ షాప్ దగ్గర 14 ప్యాకెట్లు జొన్నలు ఇచ్చారు ఏడు ప్యాకెట్లు పయనీరు ప్యాకెట్లు మిగిలిన ఏడు ప్యాకెట్లు వేరే కంపెనీ ఇచ్చి పంట దిగుబడి అధికంగా వస్తుందని ,ఎకరానికి 40 క్వింటాలు పండుతాయి అని నమ్మబలికారు. , మొక్కజొన్న మొత్తం ఎర్రబాడి చచ్చిపోతుందని షాపు ఓనర్ కి దగ్గరకి వెళ్లి ఎన్నిసార్లు చెప్పినా కంపెనీ వాళ్లని పంపిస్తానని అంటున్నాడు. కానీ రావడం లేదు.. కానీ మొక్కజొన్న ఎండిపోతుంటే ఏమి చేయాలో తోచని స్థితిలో ఉన్నాము, మరలా తిరిగి వేద్దామనుకున్నా తెచ్చిన అప్పు కట్టలేదు, మరల తేలేక ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22 :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి.తరుణి (8వ తరగతి)జ్వరంతో,బి.రేవతి (6వ తరగతి)టాన్సిలైటిస్ తో కూడిన జ్వరంతో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని,వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు.కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని,మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు.విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ. పాఠశాల,ప్రధానోపాధ్యాయులు



ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.అవాస్తవ,అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్,ఆర్.ఎం.ఓ.శ్రీధర్, వైద్యాధికారులు,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి, నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలి.

## పల్లెల అభివృద్ధి, దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు అనే మాటలకే పరిమితమా.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో పలు గ్రామాల రోడ్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైంది. అందులో ముఖ్యంగా దేశాయిపల్లి నుంచి రామన్నపేట వరకు, అలాగే బోయినపల్లి నుంచి విలాసాగర్, విలాసాగర్ నుంచి నాగుల మల్యాల మధ్యలో పూర్తి అద్వాన స్థితిలో రోడ్డు తయారైంది. ప్రభుత్వమేమో గ్రామీణ ప్రాంత రోడ్లపై వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నమని చెప్పి మాటలకే పరిమితం అవుతుంది తప్ప ఎక్కడ కూడా క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి కేంద్రీకరించడం లేదు. ఆర్భాటంగా బడ్జెట్ సమావేశాలలో గ్రామీణ ప్రాంత రోడ్లపై కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లుగా అంకెల గారడి చూపిస్తున్నారు తప్ప పనులు క్షేత్రస్థాయిలో ఆచరించడంలో, నిర్మాణాలు చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి రవాణా ప్రయాణంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్లు నిర్మించాలని, సంవత్సరాల తరబడి రోడ్లు అలాగే ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి నూతన రోడ్లు నిర్మించాలని పత్రికా ముఖంగా ప్రజల ప్రక్షాళన మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలన్న రాష్ట్ర మంత్రులు.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 22 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు.

రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

**సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా...**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి...**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్, శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన,

ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు రోజులకు ఒకసారి మండలాల వారీగా ఈ అంశంపై సమీక్షిస్తానని తెలిపారు.

ప్రభుత్వ వసతి గృహాల అన్ని హాస్టళ్లను తప్పక సందర్శించాలని ఆదేశించారు. అక్కడ భోజనం, వసతులు, పారిశుద్ధ్యం, హెల్త్ చెకప్ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కచ్చితంగా నెలకు ఒకసారి ప్రతి హాస్టల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్, అన్ని శాఖల అధికారులు వన మహోత్సవం కార్యక్రమం పై దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్ , డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, విద్య శాఖ అధికారి చంద్ర కళ, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 21:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

సోమవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వివేకానంద,దామోదర రాజనర్సింహ,దుద్దిల్ల శ్రీధర్ బాబు,ధనసరి అనసూయ (సీతక్క),వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,పోలీసు అధికారులు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వర్షాకాలం అయినందున జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులు, చెరువులలో నీటి నిల్వలు స్థాయి- వినియోగం, వానాకాలం సీజన్ లో వ్యవసాయ సాగు, యూరియా నిల్వలు, ఎరువులు కొరత లేకుండా సమకూర్చడం,ప్రతి ఫర్టిలైజర్ షాపును తనిఖీలు చేపట్టి ఆయా షాపులలో ఉన్న నిల్వలు,నోటీస్ బోర్డులపై ఉంచిన వివరాల పరిశీలన చేసి పక్కదారి పట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జన జీవనానికి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్,రహదారులు తెగిపోకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు.వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని, వాతావరణ సూచనలకు అనుగుణంగా జిల్లాలలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జిల్లాలలో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. గిరిజనులు అంటూ వ్యాధుల బారిన పడకుండా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు.పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, పశువులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుత నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని,విధుల పట్ల నిర్లక్ష్యం,అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రతిరోజు కలెక్టర్ల కార్యచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో నివేదికను అందించాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటికి సంబంధించి నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతి ఎరువుల షాపు వద్ద స్టాక్ వివరాలు తెలిసేలా బోర్డుపై ప్రదర్శించాలని,ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని,ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కావలసినంత అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని,రైతు సంక్షేమమే అన్నిటికన్నా ముఖ్యమని తెలిపారు.

ఎరువులకు సంబంధించి ఫిర్యాదుల కొరకు ప్రతి జిల్లాలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని,ఈ కార్డుల ద్వారా దాదాపు 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు.గతంలో చౌక ధరల దుకాణాలపై ప్రజలకు ఆసక్తి ఉండేది కాదని,రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రేషన్ కార్డు, చౌక ధరల దుకాణం విలువ పెరిగిందని,3 నెలల సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

ఈ నెల 25 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలు,మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, శాసన సభ్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని, జిల్లా కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు,విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని,వైద్యులు, సిబ్బంది ఖాళీలను పరిశీలించి అవసరమైన మేరకు నియామకంతో పాటు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని,గిరిజన ప్రాంతాలలో అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, డెంగ్యూ,మలేరియా ఇతర జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలు,మున్సిపాలిటీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాతావరణ శాఖ సూచన మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజా సంక్షేమం కోసం 3 గంటల ముందుగా బృందాలను పంపించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజా సంక్షేమ చర్యలకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పంపిణీ చేసే ప్రాంతాలతో కార్యచరణ రూపొందించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని తెలిపారు.

జిల్లాలో వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులలో ప్రజల సహాయార్థం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736- 250501 ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయడం జరిగిందని, వర్షాకాల పరిస్థితులలో అధికారులందరూ అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 22 :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు,ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి, ప్రజలకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులు,సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, భోజనశాల,వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి నాణ్యమైన పోషకాహారంతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, సకాలంలో వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన పరీక్షలు చేసి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ...వారికి అందుతున్న సౌకర్యాలు,ఆహారం నాణ్యత,పాఠ్యాంశాల బోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ కు జలకళ సంతరించుకుంది

## అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు

## ప్రాజెక్టును అనుక్షణం తనిఖీ చేస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

## ఇన్ ఫ్లో 3503 క్యూసెక్కులు



జలకళ సంతరించుకున్న సింగూరు ప్రాజెక్టు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టుకు,ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరుతుంది, ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగడంతో, ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది, సోమవారం ఉదయం 8 గంటల వరకు ఇన్ ఫ్లో, పూర్తిగా తగ్గిపోయి, ఉన్నట్టుండి సాయంత్రం 6 గంటల వరకు ఒక్కసారిగా 3503, క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చినట్లు, ప్రాజెక్టు జేఈ స్టాలిన్ తెలిపారు, వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా, సందర్శకులను ప్రాజెక్టుపైకి అనుమతించడం లేదన్నారు, ప్రతిసారి ఇదే నెల చివరి వారంలో, ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరుతున్నట్లు ఆయన తెలియజేశారు, కాగా ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917, టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో18.669, టీఎంసీలుగా నీరు నిల్వ ఉన్నది, అందులో నుండి సింగూరు ఎడమ కాలు ద్వారా 60, క్యూసెక్కులు, నీటిని,తలేల్మా ఎత్తిపోతల పథకానికి,33, క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి,80, క్యూసెక్కుల నీటిని, మిషన్ భగీరథకు70, క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని, అంతేకాకుండా390 క్యూసెక్కుల నీరు ఆవిరి అయిపోయి, అవుట్ ఫ్లో,633, క్యూసెక్కులు దిగకు వెళ్తున్నట్లు, ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు....

# వేములవాడ రూరల్ బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తున్న



విషయాన్ని ప్రతి ఒక్క ఓటర్కు చేరే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. గ్రామాలలో వచ్చే నిధులలో 80 శాతం కేంద్ర ప్రభుత్వం నుండే వస్తున్నాయని, గరీబ్ కళ్యాణ యోజన కింద ప్రతి వ్యక్తికి ఐదు కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్న విషయాన్ని, ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో చేస్తున్న పనులను రైతులకు ఇచ్చే ఎరులలో, అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్న విషయాన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా గ్రామసభలు ఏర్పాటు చేసి చెప్పాలన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలన ప్రస్తుత కాంగ్రెస్ పాలన మోసపూరిత పాలన మరియు ఆరు గ్యారెంటీ అమలు చేయడంలో వికలమైన విషయాన్ని గ్రామాలలో అందరికీ చేరేలా తెలపాలన్నారు. గ్రామాలలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని, బి ఆర్ ఎస్, కాంగ్రెస్, పార్టీల మోసపూరిత వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ముందుకు వెళ్లాలని తెలిపారు. తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన లింగంపల్లి శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, వేములవాడ రూరల్ మండల మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పరశురాములు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మహిళా సంఘ భవనానికి వీర్నపల్లిలో ఎంపీ నిధులు ఐదు లక్షలు మంజూరు.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఉన్న జీవనజ్యోతి సమాఖ్య మహిళా సంఘం భవన అభివృద్ధికి హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ తన ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ నిధుల మంజూరు తో మహిళా సంఘ భవనం మరింత అభివృద్ధి చందనుంది.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సంఘ ప్రతినిధులకు ప్రోసిడింగ్ కాపీని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు లక్ పతి నాయక్ , స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మహిళా మోర్చా నాయకురాలు పల్లం అన్నపూర్ణ, సీనియర్ నాయకులు మాడుగుల లక్ష్మీరాజం, శేఖర్, ప్రకాష్, రమేష్, వెంకటేష్, రవి, శ్రీనివాస్, రజనీకాంత్, గజంలాల్, మోహన్, దిలీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి దళిత బంధు అందేలా కృషి చేస్తాం

## దళిత బంధు సాధన సమితి నాయకులు

## – నిధుల విడుదలకు కృషి చేసిన ప్రణవ్ బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జులై 22** 2024 వ సంవత్సరం డిసెంబర్ 27న దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ,నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులను ఏకంచేసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని పలుమార్లు కలిసి వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించిన ప్రణవ్ దళితబందు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం జనవరి 27న తెలంగాణ ప్రభుత్వం నుండి %ాజ% కార్పొరేషన్ నుండి దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ జారీ చేసారనీ నిధులు రావడానికి కృషి చేసిన ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు దళిత బంధు సాధన సమితి నాయకులు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డర్ కాపీ వచ్చిన అనంతరం ఎమ్మెల్సీ కోడ్ రాగా మార్చి 10న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వెంటనే మంజూరు చేయాలనీ సాధన సమితి సభ్యులం వినతిపత్రం అందించగా మే 25న గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారనీ ఇప్పటివరకు నియోజకవర్గంలో లక్ష నుండి రెండు లక్షలలోపు ఉన్న లబ్ధిదారులకు 300 మందికి నిధులు విడుదలయ్యాయని అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు అందుతుందని ఎవరుఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు.ఎన్నికల తరువాత కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ప్రభుత్వానికి సానుకూలంగా ఉండి ప్రతి ఒక్క లబ్ధిదారులకు దళితబందు సాధన సమితి పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నాయకులు కోలుగూరి సురేష్,మహంకాళి రమేష్, కోలుగూరి నరేష్,కోడెపాక రక్షిత్,రామంచ రాకేష్,అకినపల్లి ఆకాష్,ఇనుగాల బిక్షపతి,గాజుల కుమార్ పాల్గొన్నారు..

# చీర్లవంచ లోని ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.

## విద్యార్థులు చదవడం, రాయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** పాఠశాలలోని ప్రతి విద్యార్థి చదవడం, రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలతీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఎవరైనా ఉపాధ్యాయుడు దీర్ఘకాలంగా పాఠశాలకు గైరాజర్ అవుతున్నారా అనే వివరాలను ఆరా తీశారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సక్రమంగా చదవడం, రాయడం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ పైన తయారు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్యాస్ సిలిండర్ ఇంకా రాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో, ప్రహరీ వెంట మొక్కలు నాటించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడ కంటే ఎక్కువగా అందుబాటులో ఉన్న డేస్కులను అవసరం ఉన్న ఇతర పాఠశాలలకు పంపించాలని సూచించారు.

# వేములవాడ పట్టణంలో మహిళల కోసం మేకప్ – హెయిర్ పే పై ప్రత్యేక శిక్షణ శిబిరం.

## ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని ఒక ప్రముఖ ఫంక్షన్ హాల్ లో మహిళ బ్యూటి అసోసియేషన్ ఆధ్వర్యంలో మేకప్ మరియు హెయిర్ స్టైలింగ్ పై ప్రత్యేకంగా ఒక రోజు శిక్షణ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, వారికి ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారేందుకు ఈ రకమైన శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారిపోతున్న ఈ యుగంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి, అందుకోసం తమ ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో అవసరం అన్నారు. స్వయం ఉపాధికి ప్రోత్సాహం చెయ్యి రంగం ద్వారా మహిళలు స్వతంత్రంగా నిలబడే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బ్యూటీషియన్స్, శిక్షకులు ఆధునిక మేకప్ టెక్నికులు, హెయిర్ స్టైలింగ్ నిపుణతలు, పార్లర్ నిర్వాహనకు సంబంధించిన అనేక కీలక విషయాలను పాల్గొన్న మహిళలు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరలో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com